http://www.agnidharanews.com

# అగ్నిధార

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




## కాంగ్రెస్ నేతలు ఎల్లప్పుడూ జమ్ము పట్ల వివక్ష చూపుతారు

- ఓట్ల కోసం మన సంస్కృతి, విశ్వాసాలను కాంగ్రెస్ పణంగా పెడుతుంది
- కాంగ్రెస్ వారసుడు విదేశాలకు వెళ్లి మన దేవీ, దేవతలు దేవుళ్లు కాదని చెప్పారు
- ఇది మన విశ్వాసాలను అవమానించడమే
- ఇలాంటి వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్‌ను శిక్షించాలి
- వారు కేవలం తమ ఓటు బ్యాంక్ మినహా మరేమీ పట్టించుకోరు
- ప్రధాని నరేంద్ర మోదీ


## ప్రాంతీయ పార్టీలకే
# తొలి దెబ్బ

- అధికారంలోకి రావాలని బీజేపీ ఐదేళ్లుగా ప్రయత్నిస్తోంది
- బలోపేతం చేయడానికి 2020లో పార్టీ పగ్గాలను బండి సంజయ్‌కు అప్పగించింది.
- అధిష్టానం అనూహ్యంగా బండి సంజయ్‌ను అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించింది. అప్పటి వరకు ఉత్సాహం ఉరకలెత్తిన పార్టీలో నైరాశ్యం నెలకొంది.
- ఎన్నికల్లో జాతీయ పార్టీల ప్రభావమే ఎక్కువగా ఉంటుందని బీజేపీ భావిస్తోంది
- దీంతో ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ పెద్దగా ప్రభావం చూపదని అంచనా వేస్తోంది
- దీంతో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందని లెక్కలు వేస్తోంది.





హైదరాబాద్

తెలంగాణలో అధికారంలోకి రావాలని బీజేపీ ఐదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందుకే పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి 2020లో పార్టీ పగ్గాలను బండి సంజయ్‌కు అప్పగించింది. మాటలతో మాయ చేసే కేసీఆర్‌కు చెక్ పెట్టేది బండి సంజయ్ మాత్రమే అని అధిష్టానం భావించి.. అధ్యక్షుడిగా నియమించింది. తనకు అప్పగించిన బాధ్యతను నూటికి నూరు శాతం నెరవేర్చారు బండి సంజయ్. హైదరాబాద్‌లో మాత్రమే కనిపించే బీజేపీని పల్లె పల్లెకూ తీసుకెళ్లారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో.. పార్టీకి గతంలో ఎన్నడూ లేనంత మైలేజీ తెచ్చారు. పార్టీకి వచ్చిన ఊపుతో 2023 - మిగతా3లో



## దేశ వ్యతిరేక శక్తులకు అండగా నిలబడుతున్నారు

- అమిత్ షా సంచలన వ్యాఖ్యలు
- పాకిస్థాన్ రక్షణ మంత్రి ప్రకటనతో కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏంటో మరోసారి స్పష్టమైంది.
- కశ్మీర్ విషయంలో ఆ రెండు ఒకేవిధమైన ఏజెండా, ఉద్దేశంతో ఉన్నాయి
- గత కొన్నేళ్లుగా విపక్ష నేత రాహుల్ గాంధీ దేశ వ్యతిరేక శక్తులకు అండగా నిలబడుతున్నారు




## బీజేపీ ఓటమి ఖాయం

- కేకే సంచలన సర్వే.. ఎన్నికల్లో గెలుపు ఆ పార్టీదే..
- బీజేపీ ఒక టైటానిక్ షిప్
- మునిగిపోతున్న నావలా మారింది
- హర్యానాలో బీజేపీ ఓటమికి అనేక కారణాలు ఉన్నాయి
- బీజేపీ కోర్ ఓటు ఎటూ పోవడం లేదు
- న్యూట్రల్ ఓట్లను మాత్రం నష్టపోతుంది




## దసరా సెలవులు ప్రకటించిన
# తెలంగాణ ప్రభుత్వం

- అక్టోబర్ 12న దసరా పండుగ
- అక్టోబర్ 2 నుంచి 10వ తేదీ వరకు బతుకమ్మ పండుగ
- అక్టోబర్ 2 నుంచి 14వ తేదీ వరకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులను ప్రకటించింది. అక్టోబర్ 2 నుంచి 14వ తేదీ వరకు దసరా సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 13 రోజుల అనంతరం అంటే అక్టోబర్ 15వ తేదీన పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. అక్టోబర్ 2 నుంచి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. - మిగతా3లో

## 9 నెలల్లోనే
# వైద్యం అస్తవ్యస్తం




- 9 నెలల కాంగ్రెస్ పాలనలో కుప్పకూలిన వైద్య వ్యవస్థ..
- నాణ్యమైన వైద్యం అందించేందుకు ఫోకస్ చేశారా... లేదా
- తెలంగాణలో శిశు మరణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి
- ప్రభుత్వ ఆస్పత్రులు 9 నెలల్లోనే అస్తవ్యస్తంగా మారాయి
- నవజాత శిశువు మరణానికి దారితీసిన ఘటన అమానవీయం, దురదృష్టకరం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో వైద్యారోగ్య రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. సరిపడా వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం.. ఉన్నచోట నిర్లక్ష్యం వహించడం కారణంగా రోగుల ప్రాణాలు బలవుతున్నాయి. హుజుర్‌నగర్ ఏరియా హాస్పిటల్‌లో నవజాత శిశువు మరణానికి దారితీసిన ఘటన అమానవీయం, దురదృష్టకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో వైద్య వ్యవస్థ కుప్పకూలిపోయింది - మిగతా3లో

# అక్కసుతోనే ఆరోపణలు

- విపక్షాలపై మంత్రి పొంగులేటి ఆగ్రహం
- ఇచ్చిన హామీలే కాదు.. ఇవ్వని హామీలను కూడా రేవంత్ సర్కార్ నెరవేరుస్తోంది
- విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఉంది
- అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ పక్కాగా జరుగుతుంది
- బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఏమీ చేయలేదు



హైదరాబాద్


విపక్ష పార్టీపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వం చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలే కాదు.. ఇవ్వని హామీలను కూడా రేవంత్ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఉందన్నారు. మిషన్ భగీరథపై సర్వే చేస్తే 53 శాతం ఇళ్లకు మంచి నీళ్లు రావడం లేదని తేలిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రూ. 73 వేల కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించామన్నారు. రూ. 18 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశామన్నారు. అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ పక్కాగా జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్‌లో రూ. లక్ష కోట్లు, మిషన్ భగీరథ పేరుతో రూ. 15 నుంచి 20 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఏమీ చేయలేదని విమర్శించారు. పని చేస్తున్న కాంగ్రెస్‌పై గత పాలకులు బట్టకాల్చి మీద వేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులో గానీ.. వచ్చే నెల మొదటి వారంలో కానీ అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. దార్శనికత ఉండాలి కానీ.. అవకాశవాదం ఉండకూడదన్నారు. - మిగతా3లో

## రేవంత్‌పై చర్యలేవీ...
# ఢిల్లీకో రూలా..

- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ
- కేసీఆర్‌పై సీఎం అసభ్యకరమైన భాష వాడుతున్నారు, నేరపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారు.
- కాంగ్రెస్ పార్టీ తనే ప్రవచించిన ప్రమాణాలను పాటించకపోవడం ద్వంద్వ ప్రమాణాలను సూచిస్తున్నాయి

హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి హరీష్ రావు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం అసభ్యకరమైన భాష వాడుతున్నారని, నేరపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. వీటిని అరికట్టడంలో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని లేఖలో ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ తనే ప్రవచించిన ప్రమాణాలను పాటించకపోవడం ద్వంద్వ ప్రమాణాలను సూచిస్తున్నాయని.. - మిగతా3లో



# గ్యారంటీలతో కాంగ్రెస్...
# మహిళలకు నజరానాతో బీజేపీ


**ఛండీఘడ్ :** హర్యానా దంగల్ హీటెక్కిస్తోంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో బీజేపీతోపాటు కాంగ్రెస్, ఆప్ ప్రచారంలో దూసుకెళ్తున్నాయి.. అంతేకాకుండా మాటల తూటాలు పేలుస్తూ హీటెక్కిస్తున్నాయి. హర్యానాలోని మొత్తం 90 స్థానాలకు అక్టోబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ తరుణంలో ఎలాగైనా మళ్లీ అధికారాన్ని దక్కించుకోవాలని బీజేపీ మాస్టర్ ప్లాన్ తో ముందుకు సాగుతోంది.. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. లాడ్లీ లక్ష్మీ యోజన పథకం కింద మహిళలకు నెలకు రూ.2,100 ఇస్తామని భారతీయ జనతా పార్టీ హామీ ఇచ్చింది. లాడ్లీ లక్ష్మీ పథకం నుంచి.. అగ్నివీర్ ఉద్యోగాల వరకు ఎన్నో హామీలనిచ్చింది.హర్యానా అసెంబ్లీ ఎన్నికల కోసం సంకల్ప పత్ర పేరిట.. భారతీయ జనతా పార్టీ (బిజెపి) అధ్యక్షుడు జెపి నడ్డా గురువారం రోహ్‌తక్‌లో పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. రాష్ట్రంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. పార్టీ మేనిఫెస్టోను ఖచ్చితంగా అమలు చేస్తామని.. ఎన్నికల సమయంలో బీజేపీ ఇచ్చిన హామీలన్నింటిని తప్పకుండా నెరవేరుస్తుందని నడ్డా హామీనిచ్చారు.

**బీజేపీ మెనిఫెస్టోలో కీల అంశాలు..**

లాడ్లీ లక్ష్మీ యోజన పథకం కింద మహిళలకు నెలకు రూ.2,100 ఇస్తామని బీజేపీ హామీనిచ్చింది.

ఖార్ఖోడాలో పారిశ్రామిక మోడల్ టౌన్‌షిప్ తరహాలో 10 పారిశ్రామిక నగరాల ఏర్పాటు

హర్ ఘర్ గృహిణి యోజన కింద రూ. 500కే గ్యాస్ సిలిండర్



హర్యానాకు చెందిన ప్రతీ అగ్నివీర్‌కు కచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగం.

ఎస్సీ-ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన హర్యానా విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఏదైనా ప్రభుత్వ మెడికల్ లేదా ఇంజినీరింగ్ కాలేజీలో చదవడానికి స్కాలర్‌షిప్‌లు ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చింది.

24 పంటలకు కనీస మద్దతు ధర కల్పన

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 5 లక్షల వరకు ఇళ్లు నిర్మిస్తామని బీజేపీ పేర్కొంది. ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పింది.

**గ్యారెంటీలతో కాంగ్రెస్..**

కాగా.. కాంగ్రెస్ పార్టీ సైతం గ్యారెంటీలతో ప్రచారం ముమ్మరం చేసింది. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు.. తెలంగాణలో ఆరు గ్యారంటీలు ప్రకటించి అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ? అదే తరహాలో హర్యానా ప్రజలకు ఏడు గ్యారంటీలను ఇచ్చింది. ఆప్ కూడా పలు హామీలతో ప్రచారంలో దూసుకెళ్తోంది..

## పాలస్తీనా నుంచి ఇజ్రాయెల్ వైదొలగాలి



**న్యూఢిల్లీ :** పాలస్తీనాలో ఆక్రమిత ప్రాంతం నుంచి ఇజ్రాయెల్ వైదొలగాలని ఐక్యరాజ్యసమితి బుధవారం తీర్మానం చేసింది. ఇందుకు 12నెలల గడువు విధించింది. అంతర్జాతీయ న్యాయస్థానం సూచించిన విధం గా నిర్ణీత గడువులోపు చట్టపరమైన బాధ్యతల్ని పూర్తిచేయాలని డిమాండ్ చేసింది. అయితే ఈ తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. భద్రతామండలిలో ఉన్న 193 దేశాలకు గాను..124 దేశాలు ఈ తీర్మానానికి మద్దతు ప్రకటించగా, భారత్ సహా 43 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి.

## కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూపై ఎఫ్ఐఆర్ నమోదు




కేంద్ర మంత్రి, బీజేపీ నేత రవ్‌నీత్ సింగ్ బిట్టూపై బెంగళూర్‌లోని హై గ్రౌండ్స్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కేంద్ర మంత్రిపై కాంగ్రెస్ నేతల ఫిర్యాదు ఆధారంగా ఆయనపై కేసు నమోదైంది. కాగా, కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ చేసిన వ్యాఖ్యలపై అంతకుముందు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు భగ్గుమన్నారు. ఢిల్లీలోని కేంద్ర మంత్రి నివాసం, కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. మంత్రి ఇంటి ముట్టడికి ప్రయత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీజేపీ నేతలు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశాయి. రాహుల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాషాయ నేతలు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. కాగా, రాహుల్ గాంధీ భారతీయుడు కాదని, ఆయన తన జీవితకాలంలో అధిక సమయం విదేశాల్లోనే గడుపుతారని కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టూ అన్నారు. విదేశీ పర్యటనల్లో భారత్ గురించి తప్పుగా మాట్లాడతారని, ఆయనకు దేశం పట్ల ప్రేమ లేదని దుయ్యబట్టారు. వేర్పాటువాదులు, బాంబులు, తుపాకీలు తయారుచేసేవారు, మోస్ట్ వాంటెడ్ పీపుల్ వంటి మారు మాత్రమే రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ప్రశంసిస్తారని ఎద్దేవా చేశారు. విమానాలు, రైళ్లు, రహదారులను తగులబెట్టే దేశ శత్రువులే రాహుల్‌ను సమర్థిస్తారని వ్యాఖ్యానించారు. దేశానికి అతిపెద్ద శత్రువు, నెంబర్ వన్ టెర్రరిస్టును ఎవరినైనా పట్టుకోవాలంటే అది రాహుల్ గాంధీ మాత్రమేనని మండిపడ్డారు.

## ఢిల్లీ సీఎంగా అతిషి ప్రమాణ స్వీకారం తేదీ ఫిక్స్

ఢిల్లీ సీఎం పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా తర్వాత, అతిషి ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి కాబోతున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ శాసనసభా పక్ష సమావేశంలో అతిషీని ముఖ్యమంత్రిని చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆప్‌కి చెందిన రాజ్యసభ ఎంపీ అతిషి సెప్టెంబర్ 21న శనివారం ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఈ విషయాన్ని వెల్లడించింది. ఆమెతో పాటు ఇతర మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.



**ఢిల్లీకి మూడో సీఎం**

43 ఏళ్ల అతిషి సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్ తర్వాత ఢిల్లీకి మూడో మహిళా ముఖ్యమంత్రి కానున్నారు. ఆమె %ూూూా%లో ప్రముఖ నాయకురాలు, మనీష్ సిసోడియా విద్యా మంత్రిగా ఉన్నప్పుడు సలహాదారుగా ఉన్నారు. దేశ రాజధానిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారంగాన్ని మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించారని ఆప్ నేతలు తెలిపారు. అతిషి పార్టీ ఆవిర్భవించిన సమయంలోనే చేరారు. ఆ తర్వాత 2013 అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ మ్యానిఫెస్టో ముసాయిదా కమిటీలో కీలక సభ్యురాలిగా ఉన్నారు. ఆ పార్టీకి అధికార ప్రతినిధిగా కూడా వ్యవహరించారు. ఢిల్లీ ప్రభుత్వంలో చాలా శాఖలకు ఆమె బాధ్యత వహించారు.

**నమ్మకం**

అంతకుముందు మాట్లాడిన అతిషి పదవీ విరమణ చేసిన సీఎం అరవింద్ కేజ్రీవాల్ తనపై నమ్మకం ఉంచినందుకు సంతోషంగా ఉందన్నారు. కానీ ఆయన తన పదవికి రాజీనామా చేసినందుకు బాధగా ఉన్నట్లు చెప్పారు. ఈ క్రమంలో మరికొద్ది నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేజ్రీవాల్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తానని అతిషి అన్నారు. మొదట తాను ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్, తన గురువు అరవింద్ కేజ్రీవాల్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. కేజ్రీవాల్ ఇంత పెద్ద బాధ్యతను నీకే సాధ్యమని తనకు అప్పగించడం పట్ల అతిషి ఆనందం వ్యక్తం చేశారు.

**మంత్రివర్గంలో ఎప్పుడు**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మనీష్ సిసోడియా అరెస్ట్ తర్వాత 2023 మార్చిలో అతిషి ఢిల్లీ క్యాబినెట్‌లో నియమితులయ్యారు. ఈ కేసులో సిసోడియా ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ క్రమంలోనే జాతీయ రాజధానిలో తిరిగి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నందున %ూూూా% నేత అయిన అతిషికి ఈ సవాలు చాలా కీలకమని చెప్పవచ్చు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం రాజ్ నివాస్‌లో జరిగే అవకాశం ఉంది. ఇది చాలా విచారకరమైన క్షణమని అతిషి స్వయంగా చెప్పారు. ఆమెను అభినందించవద్దని పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరడం విశేషం.

## మంచులో చిక్కుకున్న సైనికుడు..
## మూడు రోజుల తర్వాత రక్షించిన రెస్క్యూ సిబ్బంది

**న్యూఢిల్లీ:** భారత్-చైనా సరిహద్దులో గస్తీ నిర్వహిస్తున్న సైనికుడు అదృశ్యమయ్యాడు. అయితే మూడు రోజులుగా మంచులో చిక్కుకున్న అతడ్ని రెస్క్యూ సిబ్బంది కాపాడారు. ఈ విషయం తెలుసుకున్న సైనికుడి కుటుంబం ఊరట చెందింది. బీహార్‌లోని బక్సర్‌కు చెందిన అనిల్ రామ్, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. భారత్-చైనా సరిహద్దులో మున్సియారి నుంచి మిలామ్ వరకు గస్తీ కోసం మోహరించిన బృందంలో అతడు ఉన్నాడు. కాగా, మూడు రోజుల కిందట జవాన్ అనిల్ రామ్, పోర్టర్ దేవేంద్ర సింగ్ అదృశ్యమయ్యారు. ఈ విషయం తెలిసి వారి కుటుంబాలు ఆందోళన చెందాయి. ఈ నేపథ్యంలో రెస్క్యూ టీమ్ రంగంలోకి దిగింది. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ఆ ప్రాంతంలో వెతికింది. మరోవైపు జవాన్ అనిల్, అతడి పోర్టర్ దేవేంద్ర సింగ్, భారీ మంచు కారణంగా దారి తప్పారు. మంచులో చిక్కుకున్న వారిద్దరూ మున్సియారీకి 84 కిలోమీటర్ల దూరంలో ఉన్న




ఒక గుహలో ఆశ్రయం పొందారు. మూడు రోజులుగా ఆ గుహలోనే ఉన్నారు. కాగా, రెస్క్యూ బృందం 36 గంటలపాటు వారి కోసం వెతికింది. ఎట్టకేలకు మూడో రోజు అనిల్, దేవేంద్రలను గుర్తించారు. మంచుతో కప్పి ఉన్న గుహ నుంచి వారిని కాపాడారు. జవాన్ అనిల్‌ను ఉత్తరాఖండ్‌లోని ఆర్మీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## బీహార్‌లో దారుణం.. 20కు పైగా దళితుల ఇళ్లకు నిప్పు

**పాట్నా:** అల్లరి మూకలు రెచ్చిపోయాయి. దళితుల ఇళ్లలోకి చొరబడి వారిని కొట్టారు. 20కు పైగా దళితుల ఇళ్లకు నిప్పుపెట్టారు. అగంతకులు తుపాకులతో గాల్లోకి కాల్పులు జరిపినట్లు బాధిత దళిత కుటుంబాలు ఆరోపించాయి. ఈ సంఘటనపై పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. ప్రధాన నిందితుడితో సహా 15 మందిని అరెస్టు చేశారు. బీహార్‌లోని నవాడా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. దళితులు నివసిస్తున్న భూమిపై వివాదం ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి కొందరు వ్యక్తులు ఆ ప్రాంతానికి వెళ్లారు. దళితుల ఇళ్లలోకి చొరబడ్డారు. దళిత కుటుంబాలపై దాడులు చేశారు. వారి ఇళ్లకు నిప్పుపెట్టారు. ఆ వ్యక్తులు గాల్లోకి కాల్పులు జరిపారని బాధిత కుటుంబాలు ఆరోపించాయి. కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను ఆర్పివేశారు. 21 దళితుల ఇళ్లు మంటలకు కాలిపోయినట్లు పోలీసులు తెలిపారు. అయితే గాల్లోకి కాల్పులు జరిగాయన్న ఆరోపణలను ఖండించారు. అక్కడ బుల్లెట్ షెల్స్ లభించలేదని అన్నారు. ఈ సంఘటనలో ఎవరూ గాయపడలేదని చెప్పారు. ప్రధాన నిందితుడితో సహా 15 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించినట్లు వెల్లడించారు. మరోవైపు బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఈ సంఘటనపై స్పందించారు. సీనియర్ అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. సంఘటనా స్థలాన్ని సందర్శించి దర్యాప్తును పర్యవేక్షించాలని అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్)ను ఆదేశించారు.

## దేశ వ్యతిరేక శక్తులకు అండగా నిలబడుతున్నారు



జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీ బిజీగా ఉన్నాయి. ఎన్నికల ప్రచారంలో ఆర్టికల్ 370 చర్చకు వచ్చింది. ఆర్టికల్ 370 రద్దు చేస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ హామీ ఇస్తోంది. ఎన్సీ వాదనలతో పాకిస్థాన్ ఏకీభవించింది. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ, కాంగ్రెస్, పాకిస్థాన్ అవలంభిస్తోన్న విధానాలను కేంద్ర ప్రభుత్వం తప్పు పట్టింది.

**ఆర్టికల్ 370 పునరుద్ధరణ**

జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ విషయంలో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీ వైఖరితో ఏకీభవిస్తున్నామని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా స్పష్టం చేశారు. కశ్మీర్‌లో కూటమి గెలిచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 పునరుద్ధరణ గురించి నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ప్రకటన చేసింది. ఆ అంశంపై కాంగ్రెస్ పార్టీ స్పందించలేదు. పాకిస్థాన్ రక్షణ మంత్రి మాత్రం కాంగ్రెస్ పార్టీని కలిపి మాట్లాడారు. ఆ అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**కాంగ్రెస్ వైఖరి ఇది**

పాకిస్థాన్ రక్షణ మంత్రి ప్రకటనతో కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏంటో మరోసారి స్పష్టమైంది. కశ్మీర్ విషయంలో ఆ రెండు ఒకేవిధమైన ఏజెండా, ఉద్దేశంతో ఉన్నాయని అమిత్ షా స్పష్టం చేశారు. గత కొన్నేళ్లుగా విపక్ష నేత రాహుల్ గాంధీ దేశ వ్యతిరేక శక్తులకు అండగా నిలబడుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. పాకిస్థాన్‌పై భారత దేశం చేసిన ఎయిర్ స్ట్రైక్స్, సర్జికల్ దాడులకు సంబంధించి రుజువు అడిగి భారత సైన్యాన్ని కించపరిచాడని మండిపడ్డారు. దేశ ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు.

**చేతులు కలిపిన కాంగ్రెస్**

దేశ వ్యతిరేక శక్తులతో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ చేతులు కలుపుతూనే ఉందని అమిత్ షా విమర్శించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఉందనే విషయాన్ని మరచిపోయారని గుర్తుచేశారు. ఆర్టికల్ 370ని పునరుద్ధరించబోమని తేల్చి చెప్పారు. కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో అణచి వేస్తామని అమిత్ షా స్పష్టం చేశారు.

## బీజేపీ ఓటమి ఖాయం





ఏపీలో వెల్లడైన షాకింగ్ ఫలితాలను ముందే ఊహించి చెప్పిన కేకే సర్వే.. ఇప్పుడు మరో కీలక ప్రకటన చేసింది. త్వరలో జరుగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై కీలక సర్వే రిపోర్ట్‌ను విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి ఘోర పరాజయం తప్పదని స్పష్టం చేసింది. అంతేకాదు.. బీజేపీ పరిస్థితిపై కేకే సర్వే సంచలన విషయాలు పేర్కొంది. బీజేపీని మునిగిపోతున్న 'టైటానిక్ షిప్'గా అభివర్ణించారు కేకే సర్వే అధినేత కొండేటి కిరణ్. బీజేపీ పరిస్థితిపై కేకే సంచలన కామెంట్స్ చేశారు. హర్యానాలో త్వరలో జరుగనున్న ఎన్నికల్లో బీజేపీ ఓటమి ఖాయం అన్నారు. పోటీ చేసే ప్రతి మూడు సీట్లలో 2 ఓడిపోతుందని స్పష్టం చేశారు. హర్యానా మాత్రమే కాదు.. ఆ తరువాత జరిగే మహారాష్ట్ర, ఝార?ండ్, వెస్ట్ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ ఘోర పరాజయం చవిచూస్తుందన్నారు. బీజేపీ ఒక టైటానిక్ షిప్ అని.. మునిగిపోతున్న నావలా మారిందని కేకే వ్యాఖ్యానించారు. హర్యానాలో బీజేపీ ఓటమికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. బీజేపీ ఓటమే కాంగ్రెస్‌కి సానుకూల అంశం తప్ప.. ఆ పార్టీకి ప్రత్యేక సానుకూలత లేదన్నారు. బీజేపీ కోర్ ఓటు ఎటూ పోవడం లేదని.. న్యూట్రల్ ఓట్లను మాత్రం నష్టపోతుందని కేకే వివరించారు. బీజేపీ వ్యతిరేక ఓటు చాలా వరకు కాంగ్రెస్‌కే వెళ్తోందని అంచనా వేశారు. ఎక్కువ పార్టీలు పోటీలో ఉన్నా సరే.. ప్రభుత్వ వ్యతిరేకత వల్ల కలిగే ప్రయోజనం కాంగ్రెస్‌కే దక్కుతుందని కేకే చెప్పారు.

**అదే జరిగితే పరిస్థితి వేరే ఉండేది..**

ఆమ్ ఆద్మీ పార్టీ కాస్త ముందుగా రంగంలోకి దిగితే పరిస్థితి వేరేలా ఉండేదని కేకే పేర్కొన్నారు. ఆలస్యం కావడం వల్ల ఆ పార్టీ ప్రభావం ఈ ఎన్నికల్లో పెద్దగా ఉండదన్నారు. రైతులు, జాట్ వర్గం బీజేపీ పట్ల వ్యతిరేకంగా ఉన్నారని.. ఎన్నికలను వీరు బాగా ప్రభావితం చేయగలరని కేకే చెప్పుకొచ్చారు. 5% ఓట్లు తేడా వస్తేనే సీట్ల సంఖ్యలో భారీ వ్యత్యాసం ఏర్పడుతుందని.. ఈ ఎన్నికల్లో బీజేపీకి వచ్చే సంఖ్య దరిదాపుల్లో కూడా ఉండదన్నారు.

## కాంగ్రెస్ నేతలు ఎల్లప్పుడూ జమ్ము పట్ల వివక్ష చూపుతారు




కొన్ని ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా మన సంస్కృతి, విశ్వాసాలను పణంగా పెడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం కత్రాలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ వారసుడు విదేశాలకు వెళ్లి మన దేవీ, దేవతలు దేవుళ్లు కాదని చెప్పారని, ఇది మన విశ్వాసాలను అవమానించడమేనని ప్రధాని పేర్కొన్నారు.

ఇలాంటి వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్‌ను శిక్షించాలని అన్నారు. వీరు ఇదంతా ఏదో పొరపాటున చెప్పడం లేదని, ఇది ప్రణాళికాబద్ధంగా జరుగుతున్న కుట్రని చెప్పారు. ఇతర మతాలు, దేశాల నుంచి దిగుమతి చేసుకున్న నక్సల్ మైండ్‌సెట్ నుంచి ఇది పుట్టుకొస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ నక్సల్ ఆలోచనా విధానం జమ్ములోని డోగ్రా సంస్కృతిని అవమానిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు.

వారు కేవలం తమ ఓటు బ్యాంక్ మినహా మరేమీ పట్టించుకోరని, అందుకే వాళ్లు ఏండ్ల తరబడి జమ్ము కశ్మీర్ మధ్య అంతరం పెంచాలని ప్రయత్నించారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలు ఎల్లప్పుడూ జమ్ము పట్ల వివక్ష చూపుతారని ఆరోపించారు. తాము జమ్మును ప్రధాన స్రవంతిలోకి తీసుకొచ్చామని అన్నారు. జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దును ఎవరూ తిరగతోడలేరని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

**కశ్మీర్‌లో పాకిస్థాన్ అజెండాను అమలు కానివ్వబోం**

కశ్మీర్‌లో పాకిస్థాన్ అజెండాను ఎట్టి పరిస్థితుల్లో అమలు కానివ్వబోమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. జమ్ము కశ్మీర్ రెండో విడత ఎన్నికల ప్రచారం నేపథ్యంలో కాట్రాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీల మేనిఫెస్టో చూసి పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోందన్నారు. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ పార్టీల వారసత్వ రాజకీయాలకు ముగింపు పలికేందుకు బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. జమ్ము కశ్మీర్ భవిష్యత్తు కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. జమ్ము కశ్మీర్‌పై కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వివక్ష చూపుతూనే ఉందన్నారు.

# 9 నెలల్లోనే వైద్యం అస్తవ్యస్తం

-మొదటిపేజీ తరువాయి

అనడానికి ఇది అద్భుతమైన ఉదాహరణ అని చెప్పారు. బిడ్డను ప్రసవం చేసేందుకు గర్భిణి కడుపుపై నొక్కడం.. ఆ శిశువు మరణానికి దారి తీసిందన్నారు. వైద్య సిబ్బంది జవాబుదారీతనం ఎక్కడుంది..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆస్పత్రి వైద్య సిబ్బందికి నోటీసులు ఇవ్వడమే కాకుండా.. కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో శిశు మరణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులు 9 నెలల్లోనే అస్తవ్యస్తంగా మారాయి. ఇలాంటి భయానక చర్యలను ఆపడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

"వైద్యం అందటం లేదని... పసి పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నారు మహాప్రభో అంటే బుదరజల్లుతున్నారు అని మాట్లాడతారా.. మీరు ఆరోపించినట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రైవేటుకు కొమ్ముకాయాలనుకుంటే... హైదరాబాద్ నగరం చుట్టూ నిర్మాణం అవుతున్న పెద్దాసుపత్రులు, వరంగల్‌లో నడుస్తున్న అతిపెద్ద ఆసుపత్రి, బస్తీ దవాఖానాలు, గ్రామాల్లో



క్లినిక్‌లు ఏర్పాటు చేసే వాళ్లమా.. కేసీఆర్ కిట్లు, తల్లి-బిడ్డను ఇంటి దగ్గర దిగబెట్టేలా వాహనాలు, సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవటం, రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్న చోట 33 మెడికల్ కాలేజీల ఏర్పాట్లు జరిగేవా.. మాపై ఎదురు దాడి తర్వాత, ముందుగా మీ పాలనలో ఉన్న లోపాలు సరిదిద్దుకోండి. పోయిన ప్రాణాలు తిరిగి రావు... ఆ తల్లుల కడుపుకోత తీర్చలేము. ప్రజలు కూడా మన బిడ్డలే అని మానవత్వంతో ఆలోచిస్తే మీ ఆలోచించే ధోరణితో పాటు మీ పాలన తీరు కూడా మారుతుంది. ఇప్పటికైనా మరణాలపై రివ్యూ చేశారా... నాణ్యమైన వైద్యం అందించేందుకు ఫోకస్ చేశారా... లేదా" అంటూ ప్రశ్నించారు.

"మొన్నటి బదిలీల్లో సీనియర్ డాక్టర్లను బదిలీపై పంపారన్న ఆరోపణల్లో వాస్తవం ఉందా... లేదా ఇది చెప్పండి. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ దర్యాప్తు చేస్తుంది. మేము మా పరిశోధనలను ప్రజలతో ప్రభుత్వంతో పంచుకుంటాము. ప్రభుత్వం కూడా ఈ ప్రయత్నాలలో పాలుపంచుకోవాలని ప్రతి ఒక్కరి అభివృద్ధికి కృషి చేయాలని నేను అభ్యర్థిస్తున్నాను. నివేదికల ప్రకారం, గాంధీ ఆసుపత్రి నుంచి అనుభవజ్ఞులైన వైద్యుల బదిలీలు జరిగాయి. మరణాల గురించి తగిన సమీక్షలు జరుగుతున్నాయో లేదో మాకు తెలియజేయండి.. మీరు మరణాన్ని సంఖ్యగా చూపేముందు గౌరవనీయమైన ఆరోగ్య మంత్రిని నేను అభ్యర్థిస్తున్నాను. ఒకరి బిడ్డ, ఒకరి తల్లి, మరొకరి భవిష్యత్తు, మరొకరి ప్రేమ గురించి మేము మాట్లాడుతున్నామని అర్థం చేసుకోవాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఢిల్లీ తర్వాత తెలంగాణానే.

**హైదరాబాద్ :** మైకు దొరికితే చాలు బంగారు తెలంగాణ అని చెప్పేవాడు. బంగారు తెలంగాణ దిశగా తాము కృషి చేశామని పదేపదే చెప్పుకునేవాడు. తొలి ఐదేళ్లు, ఆ తర్వాత ఐదేళ్లు కూడా బంగారు తెలంగాణ అనే నినాదాలు కేసీఆర్ వదిలిపెట్టలేదు. ఆయన చుట్టూ ఉన్నవాళ్లు విడిచిపెట్టలేదు. ఇక నమస్తే తెలంగాణ సంగతైతే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పోతురాజు లాగా చర్నాకోల్ పట్టుకొని కొట్టుకునేది.. అప్పట్లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ నుంచి మొదలు పెడితే భారతీయ జనతా పార్టీ వరకు అందరు నాయకుల విమర్శించేవారు. సరిగ్గా జీతాలు కూడా ఇవ్వడం లేదు, అప్పులు లేకుండా పాలన సాగడం లేదు, కాళేశ్వరం కట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశాడని కెసిఆర్ మీద విపక్ష పార్టీలు విమర్శలు చేసేవి. అవి ఎలా ఉన్నప్పటికీ కెసిఆర్ అండ్ కో బంగారు తెలంగాణ ప్రచారాన్ని వదిలిపెట్టేది కాదు. దానికి రాష్ట్రమని ట్యాగ్ లైన్ ను విడిచిపెట్టేది కాదు. అయితే అప్పట్లో కెసిఆర్ అన్న మాటలను చాలామంది వక్రీకరించేవారు. కానీ ఇన్నాళ్లకు కేసీఆర్ చెప్పిన మాటలు నిజమయ్యాయి . ఆయన అధికారంలో లేకపోయినప్పటికీ తెలంగాణ ధనిక రాష్ట్రమని తేలిపోయింది. మనదేశంలో రాష్ట్రాలు, వాటి ఆర్థిక పరిస్థితులపై కేంద్రం ఒక నివేదిక విడుదల చేసింది. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి దీనిని వెల్లడించింది. దాని ప్రకారం దేశ రాజధాని ఢిల్లీ, పది సంవత్సరాల క్రితం ఏర్పడిన తెలంగాణ, కర్ణాటక, హర్యానా, తమిళనాడు రాష్ట్రాలు దేశంలో తొలి 5 ధనిక రాష్ట్రాలుగా నిలిచాయి. ఇక బీహార్, జార్ఖండ్, ఉత్తర ప్రదేశ్, మణిపూర్, అస్సాం తొలి అయిదు పేద రాష్ట్రాలుగా ఉన్నాయి. అయితే ధనిక రాష్ట్రాల జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ లేకపోవడం ఇక్కడ విశేషం.




గుజరాత్ రాష్ట్రం నుంచి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ, హోం మంత్రిగా అమిత్ షా కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతటి హేమా హేమీ ఇలాంటి నాయకులు ఉన్నప్పటికీ.. నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని చెప్పిన గుజరాత్ రాష్ట్రం ధనిక రాష్ట్రాల జాబితాలో లేకపోవడం విశేషం. కేంద్రం నివేదిక ప్రకటించడమే ఆలస్యం భారత రాష్ట్ర సమితి ప్రచారం చేసుకోవడం మొదలుపెట్టింది. చూశారా తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ధనిక రాష్ట్రం చేసాడని చెప్పడం ప్రారంభించింది. ఇక భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగంలో అయితే ప్రచారం మామూలుగా లేదు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌంటర్ ఇవ్వడం మొదలుపెట్టారు. నిన్నటిదాకా మా పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడిందని ఆరోపించారు. ఇప్పుడేమో కేంద్రమే ధనిక రాష్ట్రమని ప్రకటించింది. ఇంతకంటే రుజువేం కావాలి.. మా పరిపాలన వల్లే తెలంగాణ రాష్ట్రానికి ఆ ఘనత వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పుకోవడం మొదలుపెట్టారు. ఇదే సమయంలో కర్ణాటక రాష్ట్రం కూడా ధనిక రాష్ట్రంగా పేరు తెచ్చుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా ప్రచారం చేసుకుంటున్నారు.

# ప్రేక్షక పాత్రలో గులాబీ పార్టీ

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ఏం జరుగుతోంది? అధికార పార్టీని బీఆర్ఎస్ ఎదుర్కోలేక పోతుందా? బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర పోషించలేకపోతుందా? కేడర్‌తోపాటు నేతలూ డీలా పడుతున్నారా? బోలెడు సమస్యలతో సతమతమవుతున్న పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుందా? ప్రజా సమస్యలను పక్కన పెట్టేసిందా? అవుననే సంకేతాలు కొన్ని వర్గాల నుంచి బలంగా వినిపిస్తోంది.గడిచిన పదేళ్లు బీఆర్ఎస్‌కు స్వర్ణయుగం. కొత్తగా రాష్ట్రం ఏర్పడడం, ఆ తర్వాత అధికారంలోకి రావడం జరిగింది. పదేళ్ల తర్వాత తొలిసారి ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. అపోజిషన్ అంటే.. అధికార పార్టీని నిలదీయడానికి సరైన అవకాశం ఉంటుంది. కానీ, ఆ పాత్రకు కారు పార్టీ దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది. అధికార పార్టీ ఎత్తులను పసిగట్ట లేకపోతోంది. ప్రతీరోజూ ఆ పార్టీ నేతలు మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నా.. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లలేకపోతోంది. ఎమ్మెల్యేలు మాత్రమే కాదు, చివరకు ఆ పార్టీలోని కీలక నేతలు సైతం ఇదే విధంగా వ్యవహరిస్తున్నట్లు కొన్నివర్గాల ప్రజలు బలంగా నమ్ముతున్నారు.ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతీ కార్యక్రమం సరిగా జరుగుతుందా, లేదా అన్నదానిపై ఏ మాత్రం ఫోకస్ పెట్టలేదు. కొద్ది రోజులుగా కారు పార్టీలో జరుగుతున్న పరిణామాలే ఇందుకు ఉదాహరణ. కారులో శాశ్వతంగా షెడ్‌కి వెళ్లిందని, ఇక రాదని ఒకానొక సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. బహుశా అదే కంటిన్యూ అవుతున్నట్లు కనిపిస్తోంది. అధికార పార్టీ లేవనెత్తిన ప్రతీ అంశాన్ని బురద జల్లడం చేసే ప్రయత్నంలో నిగమ్నమైంది. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన కనిపించలేదు. మా పథకాలను తొలగించారంటూ చీటికి మాటికీ చెప్పుకునే ప్రయత్నం చేస్తోంది.మొన్నటికి మొన్న రైతుల రుణమాఫీ గురించి విపక్ష నేతల ఆరోపణలు కేవలం మీడియాకే పరిమితమయ్యాయి. ఆ తర్వాత ఆ విషయాన్ని సైడున పెట్టేసింది కారు పార్టీ. ఈలోగా గులాబీ పార్టీలో అంతర్గత కలహాలు మొదలయ్యాయి. దాని దెబ్బకు కారు రెండు ముక్కలైంది. ఆ వ్యవహారాన్ని డైవర్ట్ చేసేందుకు హైదరాబాద్‌లో శాంతి భద్రతల వ్యవహారాన్ని ప్రస్తావించి ప్రజల్లో ఆ పార్టీ మరింత చులనైపోయింది. సెక్రటేరియేట్‌లో




సీఎం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆ క్రమంలో అధికార విపక్షాల మధ్య మాటలయుద్ధం సాగింది. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోరు ఎత్తారు. తాము అధికారంలోకి వస్తే రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తామంటూ కేడర్‌ను ఉత్తేజపరిచే మాటలు తప్పితే, సరిగా ప్రతిపక్ష పాత్ర పోషించలేదన్నది కొందరి వాదన.రాజు బలహీనపడితే.. సామంత రాజులు రెచ్చిపోతారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో అదే జరుగుతోందన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఆ పార్టీకున్న 38 మంది ఎమ్మెల్యేలు.. ఇప్పటికే కొందరు మిగతా పార్టీ నేతలతో టచ్‌లో ఉన్నారు. పైగా నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీనికి తోడు అరికెపూడి గాంధీ-కౌశిక్‌రెడ్డి వ్యవహారం ఆ పార్టీలో ముసలం రేపింది. గట్టిగా మాట్లాడే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు సైతం నోరు మెదపలేదని పరిస్థితి నెలకొంది. గట్టిగా మాట్లాడితే తమ కుర్చీ కిందకు నీళ్లు వస్తాయని భావిస్తున్నారు.కొద్ది రోజులుగా ఏ ఒక్కరూ ఎమ్మెల్యేలు బయటకు వచ్చి ప్రజా సమస్యల గురించి మాట్లాడిన సందర్భం లేదు. ఆ పార్టీ వ్యవహారాలకు నేతలు దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్.. పేరుకే జాతీయ పార్టీ.. కనీసం ప్రాంతీయ పార్టీ మాదిరిగా వ్యవహరించ లేదన్నది కొందరు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నమాట. రాబోయే రోజుల్లో ఆ పార్టీలో ఇంకెన్ని పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

## అక్కసుతోనే ఆరోపణలు..

-మొదటిపేజీ తరువాయి

ఓరుగల్లు అభివృద్ధిని గత పాలకులు పట్టించు కోలేదని మంత్రి విమర్శించారు. రాష్ట్రంలో రూ. 650 కోట్లు విద్య కోసం ఖర్చుచేసి తమ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. 119 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ని కట్టించబోతున్నామని మంత్రి చెప్పారు. 25 ఎకరాలలో ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ని నిర్మిస్తున్నామన్నారు. రూ. 110 కోట్లతో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. ప్రతిపక్షంగా చెప్పుకుంటున్న వారు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి జీర్ణించుకోలేకపోతున్నారని.. అందుకే ప్రతి దాన్ని రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. వారి ప్రభుత్వ హయాంలో వారు చేసి చేసిన తప్పులు.. ఇప్పుడూ జరుగుతున్నాయనే భ్రమలో బ్రతుకుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలనుద్దేశించి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎద్దేవా చేశారు.

## దసరా సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ 12వ తేదీన దసరా పండుగను జరుపుకోనున్నారు. దసరా పర్వదినానికి ముందు తెలంగాణలో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగ ఉంటుంది. అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మ పండుగతో ప్రారంభమై, దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. దసరాకు రెండు రోజుల ముందు సద్దుల బతుకమ్మ పండుగ ఉంటుంది. డిసెంబర్ 23 నుంచి 27 వరకు ఐదు రోజుల పాటు క్రిస్మస్ హాలీడేస్‌ను కూడా ప్రభుత్వం ప్రకటించింది. ఇక సంక్రాంతి సెలవులు వచ్చే ఏడాది జనవరి 13 నుంచి 17 వరకు ప్రకటించింది కాంగ్రెస్ ప్రభుత్వం. సంక్రాంతి సెలవులు ఐదు రోజులు ఇచ్చారు.

## అప్రజాస్వామిక చర్యలను ప్రభుత్వం ఆపాలి: కేటీఆర్

**హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రుణమాఫీ మాట నిలబెట్టుకోవాలని రైతులు చలో ప్రజాభవన్‌కు పిలుపునిచ్చిన పాపానికి రాష్ట వ్యాప్తంగా వారిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బుధవారం రాత్రి నుంచి రైతులను, రైతు సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్లలో నిర్బంధించడం దారుణమైన చర్య అన్నారు. వారేమైనా దొంగలా, ఉగ్రవాదులా.. అని ప్రశ్నించారు. గురువారం ఉదయం నుంచి కూడా అనేక చోట్ల అన్నదాతల ఇళ్లకు వెళ్లి వారిని అదుపులోకి తీసుకుంటున్నట్టు సమాచారం అందుతోందని కేటీఆర్ అన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను ప్రభుత్వం ఇకనైనా ఆపాలన్నారు. పోలీసుల నిర్బంధకాండతో రైతుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, అక్రమంగా నిర్బంధించిన రైతులందరినీ వెంటనే పోలీసులు బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులంటే ఇంత భయమెందుకు.. అన్నదాతలపై ఇంతటి నిర్బంధమెందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసినందుకే రైతులు ఆందోళన బాట పట్టారన్నారు. ఏ రాజకీయపార్టీతో సంబంధం లేకుండా తమకు తామే సంఘటితమై మొదలుపెట్టిన ఈ రైతు ఉద్యమం ఇంతటితో ఆగదని హెచ్చరించారు. రైతుల సంఘటిత శక్తి ముందు దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచక తప్పదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాగా రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో గురువారం చలో ప్రజాభవన్‌కు పిలుపిచ్చారు. ఇప్పటికే బ్యాంకుల ముందు, ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నాలు చేపట్టినా.. రుణమాఫీ కాని రైతులు సోషల్‌మీడియా వేదికగా ఏకమవుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం చలో ప్రజాభవన్‌కు తరలిరావాలంటూ సోషల్‌మీడియా వేదికగా ఒక యువ రైతు ఇచ్చిన పిలుపు వైరల్‌గా మారింది. గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా రైతులంతా ఏకమై పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## రేవంత్‌పై చర్యలేవీ... ఢిల్లీకో రూలా..

-మొదటిపేజీ తరువాయి

కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. 'రాహుల్ గాంధీపై బీజేపీ తీవ్రవాది అని వ్యాఖ్యలు చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. రాజకీయాల్లో దిగజారుడు విమర్శలను తీవ్రంగా ఖండించింది. రాజ్యాంగ విలువలను దిగజారుస్తున్నారని మొసలి కన్నీరు కార్చింది. అలాంటి దూషణలే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తే హై కమాండ్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఇది కాంగ్రెస్ పార్టీ డబల్ స్టాండర్డ్స్ కాదా?.' అని లేఖలో ప్రశ్నించారు.ఢిల్లీలో ఒక రూల్.. గల్లీలో ఒక రూల్ పాటించడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని హరీష్ రావు లేఖలో పేర్కొన్నారు. 'సీఎం రేవంత్ వ్యాఖ్యలు రాజ్యాంగ విలువలకు విరుద్ధం. కాంగ్రెస్ హై కమాండ్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. సీఎం ప్రవర్తన మహాభారతంలో దుర్యోధనుడి క్రూరత్వంలా ఉంది. కాంగ్రెస్ పార్టీ తన నైతిక ప్రమాణాలు పాటించకుండా ఇతరులకు నీతులు చెప్పడం శోచనీయం. కేసీఆర్, ఆయన కుటుంబంపై ముఖ్యమంత్రి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం ఆ పదవి స్థాయిని దిగజార్చడం కాదా?. 'కేసీఆర్‌ను రాళ్లతో కొట్టి చంపాలి' అనే రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కాంగ్రెస్ హై కమాండ్ సమర్థిస్తుందా?. హింసాత్మక వ్యాఖ్యలు, జర్నలిస్టులపై దాడులు చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదు. పోలీసులను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నాయకులపై నిరాధార కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపుకు పాల్పడడం దుర్మార్గం. తెలంగాణలో సీఎం రేవంత్ నాయకత్వంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని చెప్పేందుకు ఇదే నిదర్శనం. పార్టీ ద్వంద్వ వైఖరి మహాభారతంలో ధృతరాష్ట్రుడు, దుర్యోధనుడి దుర్మార్గాలను ఉపేక్షించడం లాంటిదే. రేవంత్ రెడ్డి చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలి. ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తున్న సీఎంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.' అని హరీష్ లేఖలో పేర్కొన్నారు.

## ప్రాంతీయ పార్టీలకే తొలి దెబ్బ...

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని అంతా భావించారు. కనీసం రెండో స్థానంలో అయినా నిలుస్తుందని అంచనా వేశారు. కానీ, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధిష్టానం అనూహ్యంగా బండి సంజయ్‌ను అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించింది. అప్పటి వరకు ఉత్సాహం ఉరకలెత్తిన పార్టీలో నైరాశ్యం నెలకొంది. క్యాడర్ డీలా పడింది. దాని ప్రభావం ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. కేవలం 8 స్థానాలతో మూడో స్థానానికే పరిమితమైంది.మూడేళ్లు బండి సంజయ్ కష్టపడి పార్టీని తెలంగాణలో అధికార బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగేలా చేశారు. ఒక దశలో బీజేపీ ఎక్కడుంది అన్న కేసీఆర్.. బీజేపీ పేరు ఎత్తకుండా ఉండలేని పరిస్థితి తెచ్చారు. ఇక కేంద్రంలో కేసీఆర్ కూడా గిచ్చి కయ్యం పెట్టుకున్నారు. ప్రధాని పదవిపై ఆశతో, జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలన్న ఆలోచనతో రాష్ట్రంలో పార్టీని గాలికి వదిలేశారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారు. అప్పటికే ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న పార్టీ.. పేరు మార్పుతో మరింత డీలా పడింది. అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ డీలా పడడంతో కాంగ్రెస్ అనూహ్యంగా పుంజుకుంది. పొరుగున ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతో అదే ప్రభావం తెలంగాణ ఎన్నికల్లో కనిపించింది. దీంతో జాతీయ పార్టీ అధికారంలోకి వచ్చింది. బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరారు. సీనియర్ నాయకులు పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు బీఆర్ఎస్‌కు చెక్ పెట్టేందుకు బీజేపీ కూడా పెద్ద ఎత్తుగడ వేసింది. 2029లో జమిలి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈమేరకు రామ్‌నాథ్‌కోవింద్ కమిటీ నివేదికకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టే అవకాశం కనిపిస్తోంది.జమిలి ఎన్నికల విధానం అమలులోకి వస్తే.. పార్లమెంట్, అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. దీంతో ఎన్నికల్లో జాతీయ పార్టీల ప్రభావమే ఎక్కువగా ఉంటుందని బీజేపీ భావిస్తోంది. దీంతో ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ పెద్దగా ప్రభావం చూపదని అంచనా వేస్తోంది. దీంతో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందని లెక్కలు వేస్తోంది. జమిలి ఎన్నికలతో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, అలా కాకపోయినా రెండో స్థానంలో నిలుస్తుందని అంచనా కమలం నేతలు అంచనా వేస్తున్నారు.

## సంపాదకీయం

# ఎంపాక్స్- వ్యాక్సిన్ అసమానతలు

ఆఫ్రికా ఖండంలోని డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, దాని ఇరుగు పొరుగు దేశాలైన బురుండి, కెన్యా, రువాండా, ఉగాండా తదితర దేశాలలో మంకీ పాక్స్ వ్యాధి విజృంభించడంతో ఆగస్టు 14న అంతర్జాతీయంగా అన్ని దేశాలకు ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఓ) జారీ చేసింది. దీనినే డబ్ల్యు.హెచ్.ఓ ఎంపాక్స్‌గా పిలుస్తోంది. వైరస్ ద్వారా వ్యాపించే ఎంపాక్స్ వ్యాధి మధ్య ఆఫ్రికా, పశ్చిమ ఆఫ్రికా దేశాలను కొన్ని దశాబ్దాలుగా వణికిస్తూనే వుంది. దీన్ని ఆఫ్రికా దేశాలే కాక ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా, సమన్వయంతో ఎదుర్కోవాల్సి ఉంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియచేసింది. భారత దేశంలో కూడా 2022 జులైలో 30 కేసులు కనిపించడంతో పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీని విధించారు. అయితే 2023 ఏప్రిల్ కల్లా తగ్గుముఖం పట్టడంతో మే లో అత్యవసర పరిస్థితిని ఉపసంహరించారు. 2022లో ఈ వ్యాధి 116 దేశాలకు విస్తరించి 99,176 కేసులు నమోదు కాగా 208 మంది మరణించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు అమెరికాలో వెయ్యికి పైగా కేసులు నమోదవగా... మన దేశంలో మూడు కేసులు మాత్రమే నమోదైనట్లు తెలుస్తోంది. ఈ వ్యాధి కోతుల ద్వారా వ్యాప్తి చెందుతుందని భావించడం వలన దీనిని మొదట మంకీ పాక్స్ అని పిలిచారు. అయితే వ్యాధి వ్యాప్తికి కోతులు వాహకాలుగా పని చేయడం లేదని, ఇది ఆఫ్రికన్ ఎలుకలు, ఉడతల వంటి జంతువుల ద్వారా సోకుతుందని గుర్తించిన కారణంగా డబ్ల్యు.హెచ్.ఓ దీనిని ఎంపాక్స్‌గా పేరు మార్చింది. స్వలింగ సంపర్కుల్లో ఈ వ్యాధి వేగంగా విస్తరిస్తోందని గుర్తించారు. రెండు నుండి నాలుగు వారాల పాటు తీవ్రమైన జ్వరం, వంటి నిండా దద్దుర్లు, లింఫ్ గ్రంథులు వాచి విపరీతమైన బాధ వంటి లక్షణాలు రోగుల్లో నమోదయ్యాయి. రోగం ముదిరితే దీంతోపాటుగా చాలా రకాల చర్మ సంబంధిత వ్యాధులు, మెదడువాపు వ్యాధి, కళ్ళల్లో పుళ్ళు ఏర్పడటం, రక్తంలో ఇన్ఫెక్షన్ సోకడం వంటి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయి. వ్యాధి సోకిన వారిలో 3-6 శాతం మంది మరణాల బారిన పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియచేసింది. ఇరవయ్యవ శతాబ్దంలో 30 కోట్ల మంది మరణానికి కారణమైన మసూచి వైరస్‌కి, ఎంపాక్స్ వైరస్‌కి దగ్గర సంబంధం, పోలిక ఉన్నాయి. కానీ, ఇది డి.ఎన్.ఏ రకానికి చెందినది కావడం వలన%ఔ%ఆర్.ఎన్.ఏ వైరస్ రకానికి చెందిన కోవిడ్19 మహమ్మారిలా విజృంభించే అవకాశం తక్కువ. అయినప్పటికీ ఒక మనిషి నుండి మరొక మనిషికి సంక్రమించే రేటు తక్కువగా ఏమీ లేదు. ఒకరి నుండి 2.4 మందికి వ్యాధి సోకే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. మసూచికి వాడే టీకా 85 శాతం సామర్థ్యంతో కొన్ని ఎంపాక్స్ వైరస్ రకాలకు కూడా పని చేస్తుందని తేలింది. అలాగే మసూచికి వాడే టికోవిరిమాట్ అనే మరో రకం టీకా ఎంపాక్స్ చికిత్సలో ఉపయోగపడుతుందని 'యూరోపియన్ మెడిసిన్స్ ఏజన్సీ' తెలిపింది. వ్యాధి విజృంభించిన పరిస్థితుల్లో పైన ఉదహరించిన వ్యాక్సిన్లు పరిమితమైన ఫలితాలనే ఇస్తున్నాయని అనుభవాలు చెబుతున్నాయి. ఎం.వి.ఎ-బి.ఎన్, ఎల్.సి 16, ఎ.సి.ఎ.ఎమ్ 2000, రష్యా వారి ఆర్థో ఫాక్స్ వాక్ వంటి పలు రకాల వ్యాక్సిన్లు ఎంపాక్స్‌ను నివారించగలవని డబ్ల్యు.హెచ్.ఓ సిఫారసు చేస్తోంది. ఈ టీకాలను 18 సంవత్సరాలకు పైబడిన వారు 28 రోజుల వ్యవధిలో రెండు మోతాదులు తీసుకోవాలి. 2024 జూన్‌లో వెలువడిన ఒక అధ్యయనం ప్రకారం ఎం.వి.ఎ-బి.ఎన్ మొదటి డోస్ 76 శాతం సామర్థ్యం చూపగా రెండో డోస్‌తో అది 81 శాతానికి పెరిగింది. అంతేకాక రోగ నిరోధక శక్తిని కూడా గణనీయంగా పెంచుతోందని తెలుస్తోంది. అలాగే ఎల్.సి 16, ఆర్థోఫాక్స్ వాక్ వ్యాక్సిన్లను పిల్లలకు కూడా ఇవ్వవచ్చు. 2022లో ఎంపాక్స్ సోకిన సమయంలో, కోవిడ్ లేదా ఇతర మహమ్మారుల సమయంలో ధనిక దేశాలు పేటెంట్ల పేరుతో వ్యాక్సిన్లను అభివృద్ధి చేసి గుట్టలు గుట్టలుగా తయారు చేసికొని తమ అవసరాలకు మించి నిల్వ పెట్టుకొని పేద, ఇతర దేశాలకు సరైన సమయంలో అవసరానికి తగ్గట్టుగా కేటాయించక, వారికి అన్యాయం చేశాయి. కోవిడ్ సమయంలో అంతర్జాతీయ సమాజం ఎన్ని విజ్ఞప్తులు చేసినా చలించని ధనిక దేశాలు ఎక్స్‌పైరీ డేట్ దగ్గర పడుతున్న వ్యాక్సిన్లను పేద దేశాలకు ఇవ్వచూపించారంటే వ్యాక్సిన్ అసమానతలు పేద దేశాల విషయంలో ఎంత దారుణంగా ఉన్నాయో అర్థమవుతోంది. ఇప్పుడు కూడా, ఎంపాక్స్ తీవ్రత ఎక్కువగా ఉన్న కాంగో దేశానికి మొదటి పది వేల డోసుల్ని పంపి ఆదుకోవాల్సి ఉండగా అట్లాకాక రాజకీయ కారణాలతో అమెరికా మొదటి పది వేల డోసుల వ్యాక్సిన్లను నైజీరియాకు పంపింది. ఎంపాక్స్ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న అనేక ఆఫ్రికన్ దేశాలు వ్యాక్సిన్ల కోసం ఐక్యరాజ్య సమితిని, డబ్ల్యు.హెచ్.ఓ నీ, ధనిక దేశాలను దేబిరించాల్సిన పరిస్థితి ఉంది. అటువంటి పేద దేశాలు కూడా చాలా ఎక్కువ ధరకు (ఒక్కో రకం డోసుకు వంద డాలర్లకు పైగా చెల్లించి) కొనుక్కొని, వాటిని మైనస్ 20 డిగ్రీ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత దగ్గర నిల్వ చేసుకొనే కనీస వసతులు కూడా లేని దేశాలు తీవ్రమైన వ్యాక్సిన్ అసమానతలకు గురవుతున్నాయి. ఎంపాక్స్ తాకిడితో వణికిపోతున్న ఆఫ్రికా ఖండంలోని దేశాలన్నింటికీ సుమారు కోటి డోసుల వ్యాక్సిన్‌ను తక్షణమే అందించాలని ఆఫ్రికా సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అంచనా వేసింది. కానీ ధనిక దేశాలు, పేటెంట్లు కలిగి ఉన్న దేశాలు తమ ప్రజల వ్యాక్సిన్ అవసరాలు తీర్చే నెపంతో, వ్యాధి విస్తృతి అంతగా లేకపోయినా అవసరానికి మించి వ్యాక్సిన్ గుట్టలను తమ దగ్గర పోగేసుకొనే ప్రమాదం వుంది. అందుకే ప్రపంచ ఆరోగ్య సంస్థ లాంటి అంతర్జాతీయ సంస్థలు వ్యాక్సిన్లను ఎంపాక్స్ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న పేద దేశాలకు తక్షణమే అందించాలని, వ్యాధి నిర్ధారణ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి వ్యాధి సోకిన వారికి వైద్యం అందించేలా చూడాలని, తద్వారా వ్యాక్సిన్, వైద్యపరమైన అసమానతలను నివారించాలని, ప్రజల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యతను గుర్తెరగాలని అభ్యుదయ కాముకులు, అంతర్జాతీయ సమాజం కోరుతున్నాయి.

# ఆర్థిక నష్టంలో పెన్షనర్లు!

పింఛను పొందే సమయంలో సాధారణంగా ఉద్యోగులు తమ పింఛనులో 40% మొత్తాన్ని కమ్యూట్ చేస్తారు. దానికి బదులుగా ఒక ఏక మొత్తాన్ని పొందుతారు. కమ్యూట్ చేయబడిన మొత్తం ప్రస్తుత నిబంధనల ప్రకారం ప్రతి నెలా ఉద్యోగి పెన్షన్ నుండి 15 సంవత్సరాల పాటు, అంటే 180 నెలల పాటు ప్రభుత్వం వెనక్కి రాబట్టుకుంటుంది. ఈ 15 సంవత్సరాల రికవరీ కొన్ని అంశాలైన ద్రవ్యోల్బణం, మోర్టాలిటీ రేటు, జీవన ప్రమాణం, కమ్యూటేషన్ కారకం ఆధారంగా ఉంటుంది. 2008లో భారత ప్రభుత్వం దీర్ఘకాలంగా ఉన్న కమ్యూటేషన్ పట్టికలను సవరించింది. ఈ పట్టికలను 2010లో తెలంగాణ (అప్పటి ఏపీ)లో అనుసరించింది. 2010 జనవరి వరకు కమ్యూటేషన్ కారకం 10.46 ఉండగా, 2010 ఫిబ్రవరి నుండి అది 8.371కి తగ్గింది. కమ్యూటేషన్ కారకం తగ్గినప్పటికీ, రికవరీ కాలం మాత్రం అలాగే ఉంది. 2010 కు ముందు పదవీ విరమణ చేసిన వారు, 2010 తర్వాత పదవీ విరమణ చేసిన వారి కంటే ఎక్కువ కమ్యూటేషన్ కారణంగా ఎక్కువ మొత్తం పొందుతారు. కానీ వారి పింఛను నుండి వసూలు కాలం అలాగే ఉంది. ఇద్దరి రికవరీ కాలం మాత్రం 15 సంవత్స రాలే. నిజానికి పింఛను నుండి కమ్యూట్ చేయబడిన విలువ వడ్డీతో సహా 128 నెలలలోనే వసూలు చేయబడుతున్నా, ప్రభుత్వం 180 నెలల దాకా వసూలు చేస్తున్నారు. ఇది అన్యాయమైనది, అహేతుకమైనది. అనేక రాష్ట్రాల్లో ఈ రికవరీ 12 నుండి 13 సంవత్సరాల మధ్యలో ఉంటుంది. కేరళలో 12 సంవత్సరాలు, మధ్యప్రదేశ్, గుజరాత్‌లో 13 సంవత్సరాలు. ప్రత్యేకంగా కేరళలో 12 సంవత్సరాల రికవరీ కొన్ని దశాబ్దాల క్రితం నుండి ఉంది. 5వ కేంద్ర వేతన కమిషన్ దశాబ్దాల క్రితమే రికవరీ కాలం 12 సంవత్సరాలు మాత్రమే ఉండాలని సిఫార్సు చేసింది. దురదృష్టవశాత్తు ఇప్పటి వరకు భారత ప్రభుత్వం దీనిపై ఏ ఉత్తర్వులు వెలువరించలేదు. ఇటీవల సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఇతర సభ్యుల నేతృత్వంలోని రెండవ న్యాయ సంఘం కూడా రికవరీ కాలం 12 సంవత్సరాలు ఉండటం సమంజసమైనది, సహేతుకమైనది అని అభిప్రాయం వ్యక్తం చేసింది. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా, కొంతమంది పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ మధ్య కాలంలో చండీగఢ్ హైకోర్టు 10 సంవత్సరాలు రికవరీ పూర్తిఅయిన పెన్షనర్స్ విషయాల్లో తదుపరి రికవరీ చేయడాన్ని నిలిపివేసే తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని ఆధారం చేసుకొని హర్యానా, పంజాబ్ ప్రభుత్వాలు 10 సంవత్సరాలు రికవరీ పూర్తి అయిన వారి పెన్షన్ నుండి తదుపరి ఉత్తర్వులు యిచ్చువరకు రికవరీని నిలుపుదల చేస్తూ సంభందిత అధికారులకు సూచనలు జారీ చేసింది. మన రాష్ట్రంలో కూడా మన పెన్షన్ సంఘం జేఏసీతో పాటు చాలా ఉద్యోగ, ఉపాధ్యాయ, సంఘాలు కూడా ప్రస్తుత రెండవ తెలంగాణ పే రివిజన్ కమిషనర్ గారికి పై వాస్తవ విషయాలను నివేదించడం జరిగింది. అట్లే సంబంధిత అధికారులకు, పెన్షనర్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల గ్రూపులలో కమ్యూటేషన్ రిస్టోరేషన్ రికవరీ పీరియడ్ తగ్గింపు విషయమై ఆయా రాష్ట్రాల్లోని కోర్టు కేసులు, మధ్యంతర ఉత్తర్వులు, దానిపై ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిం చడం జరుగుతున్నది. ఇది సహేతుకమైన డిమాండ్. అట్లే ప్రభుత్వంపై భారం పడనిది కూడా. కనుక అందరూ ఏకతాటిపై నిలబడి సానుకూలంగా సమస్యను పరిష్కరించుకోవలసి ఉంటుంది.

# క్యారక్టర్ ఆర్టిస్టు ధర్మవరపు

ధర్మవరపు సుబ్రహ్మణ్యం (సెప్టెంబర్ 20, 1954 – డిసెంబర్ 7, 2013) తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ హాస్యనటుడు కమ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్. అయన సినిమా స్టార్ మాత్రమే కాదు, సీరియల్ ఆర్టిస్ట్ కూడా. టీవీ రంగం నుండి సినిమా రంగంలోకి ప్రవేశించాడు. 23 ఏళ్లలో వందలాది చిత్రాల్లో నటించాడు. వామపక్ష భావాలు కలిగిన సుబ్రహ్మణ్యం గతంలో ప్రజా నాట్య.మండలి తరఫున ఎన్నో నాటకాలు, ప్రదర్శనలు ఇచ్చాడు. దూరదర్శన్ లో ప్రసారమైన ప్రముఖ రచయిత యర్రంశెట్టి సాయి రచించిన ఆనందో బ్రహ్మ ద్వారా గుర్తింపు పొందాడు. తద్వారా చిత్రరంగంలో ప్రవేశించి హాస్యపాత్రలో తనదైన ముద్ర వేశాడు. అంతేకాక దర్శకునిగా (తోకలేని పిట్ట) కూడా కొంత ప్రయత్నం చేశాడు. ఆయన 2004 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ విజయానికి తన వంతు కృషి చేశాడు. 2004 నుండి 2013 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శిగా కొన సాగాడు. ధర్మవరపు సుబ్రహ్మణ్యం 1954 సెప్టెంబర్ 20 న ప్రకాశం జిల్లా లోని బల్లికురవ మండలం కొమ్మినేనివారి పాలెంలో ఓ వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. చిన్నప్పుడే తండ్రి చనిపోతే నలుగురు పిల్లలను ఆయన తల్లే పెంచి పెద్ద చేసింది. ఉన్నత పాఠశాల విద్యను అద్దంకిలోనూ, ఇంటర్ ఒంగోలు సి.ఎస్.ఆర్ శర్మ కళాశాలలోనూ చదివాడు. ఆ దశలోనే ఆయనకు ప్రజానాట్య మండలితో పరిచయం ఏర్పడింది. నాటకాల మీదే ఎక్కువ దృష్టి పెట్టడంతో ఇంటర్లో ఉత్తీర్ణులు కాలేదు. అమ్మ బాధ చూసి మళ్ళీ పట్టుదలగా సప్లిమెంటరీ పరీక్ష రాసి ఉత్తీర్ణుడయ్యాడు. తరువాత బీకాంలో చేరినా ఆయన మనసు సినిమాల వైపే ఉండేది. ఇంట్లో చెప్పకుండా మద్రాసు వెళ్ళి పోయాడు. అక్కడ అవకాశాలు



రాకపోవడంతో మళ్ళీ సొంత ఊరుకు తిరిగి వచ్చాడు. మద్రాసు నుండి తిరిగి వచ్చి కొన్నాళ్ళు వ్యవసాయ పనుల్లో ఉండగా కొందరు మిత్రుల సలహా మేరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు రాశాడు. అందులో ఉత్తీర్ణుడవడంతో హైదరాబాద్ లోని పంచాయితీ రాజ్ శాఖలో అధికారిగా ఉద్యోగం వచ్చింది. అక్కడ కొద్ది కాలం కుదుట పడ్డాక ఆయన దృష్టి మళ్ళీ నాటకాల వైపు మళ్ళింది. తరువాత ఆకాశవాణి కోసం కొన్ని రేడియో నాటకాలు రాశాడు. తరువాత దూరదర్శన్ లో తొలి తెలుగు ధారావాహిక అనగనగా ఒక శోభను ప్రారంభించారు. ఆ తరువాత మనసు గుర్రం లేదు కళ్ళెం, పరమానందయ్య శిష్యుల కథ ఆయనకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. దూరదర్శన్ లోని పాపులర్ సీరియల్ ఆనందో బ్రహ్మ ఆయనకు సినిమా పరిశ్రమలోకి రావడానికి మార్గం సుగమం చేసింది. ఈ సీరియల్ 1980 వ సంవత్సరంలో ప్రసారం చేయ బడింది. తద్వారా ఆయన తెలుగువారందరికీ చిర పరిచితుడయ్యాడు. దూరదర్శన్ లో ఉండగానే ఆయనకు జంధ్యాల సినిమా జయమ్ము నిశ్చయమ్మురాలో అవకాశం వచ్చింది. నటనలో తలమునకలై ఉండగానే తోక లేని పిట్ట అనే సినిమాకు దర్శకత్వం, సంగీత దర్శకత్వం వహించాడు. అయితే ఆ సినిమా ఆశించనంతగా ఆడక పోవడంతో మళ్ళీ దర్శకత్వ బాధ్యతల జోలికి పోలేదు. నువ్వు నేను, ధైర్యం చిత్రాల మొదలుకొని చాలా చిత్రాల్లో అధ్యాపక పాత్ర వేసి నవ్వించాడు. అయితే ఆ పాత్రలను కించ పరిచే విధంగా మలుస్తూ ఉండటంతో క్రమంగా ఆ పాత్రలకు స్వస్తి పలికాడు. ఆయన నట ప్రస్థానంలో ఒక్కడు సినిమాలో చేసిన పాస్‌పోర్ట్ ఆఫీసర్ పాత్ర, వర్షం సినిమాలో వాతావరణ వార్తలు చదివే గాలి గన్నారావు, రెడీ సినిమాలో హ్యాపీ రెడ్డి అలియాస్ సంతోష్ రెడ్డి మొదలైన పాత్రలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఆలస్యం అమృతం సినిమాకు ఉత్తమ హాస్యనటుడిగా ,"నంది అవార్డు" అందుకున్నారు. ఆయన నటించిన చివరి సినిమా ప్రేమాగీమా జాంతానై విడుదల కాక ముందే తనువు చాలించాడు. అప్పటికే అనారోగ్యంగా ఉన్నప్పటికీ ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం మేరకు వికారాబాద్‌లో జరిగిన షూటింగ్‌కు హాజరైనాడు. అతను 2011 నుండి సాక్షి టివిలో రాజకీయ వ్యంగ్య కార్యక్రమం మరియు 'డింగ్ డాంగ్' ను నిర్వహించాడు. ఆరు నెలలుగా కాలేయ కేన్సర్‌తో బాధపడి, డిసెంబర్ 7, 2013 శనివారం రాత్రి తుదిశ్వాస విడిచాడు.


# వినికిడి లోపం జీవితానికి శాపమా?

ఐక్యరాజ్యసమితి, 'ప్రపంచ చెవిటి దివ్యాంగ సమాఖ్య' సంయుక్తంగా 1958 నుంచి ప్రతి ఏట 26 సెప్టెంబర్‌న 'ప్రపంచ వినికిలోప దివ్యాంగుల దినం (ఇంటర్నేషనల్ డెఫ్ డే)' పాటించడం ఆనవాయితీగా మారింది. సెప్టెంబర్ చివరి ఆదివారం రోజున, అనగా 29 సెప్టెంబర్ 2024న అంతర్జాతీయ వినికిడి లోప దినం, సెప్టెంబర్ చివరి వారంలో (సోమవారం నుంచి ఆదివారం వరకు) 2024 సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు 'అంతర్జాతీయ వినికిడ లోప దివ్యాంగుల వారం' కూడా పాటిస్తారు. సెప్టెంబర్ చివరి ఆదివారం, అనగా 29 సెప్టెంబర్ 2024న "ప్రపంచ డెఫ్ డే" నిర్వహించే ఆనవాయితీగా కూడా ఉన్నది. వినికిడి సమస్య కలిగిన ప్రజలను ఏకం చేయడానికి ప్రత్యేక సమాజం, సంస్కృతి, భాష మరియు సైన్ లాంగ్వేజ్ (సైగల భాష) ఉంటాయని తెలుసుకోవాలి. స్థానిక, జాతీయ, అంతర్జాతీయ వేదికల్లో చెవిటితనానికి సంబంధించిన సమస్యలు ఉన్న ప్రజలు తమ వైకల్యాన్ని జయించి, సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారు. వినికిడి లోపం కలిగిన వారిలో అధికంగా మూగతనం కూడా కనిపిస్తుంది. వైకల్యం లక్ష్యసాధనకు అడ్డురాదని, సామాన్యుల వలె అంగ వైకల్యంతో బాధ పడుతున్న అభాగ్యులు పట్టుదలతో జీవితాలను సుసంపన్నం చేసుకుంటూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. చెవిటి వర్గానికే చెందిన "అంతర్జాతీయ సైన్ లాంగ్వేజ్ దినాన్ని" 23 సెప్టెంబర్‌న నిర్వహిస్తారు. చెవిటి వారి భాష, భావవ్యక్తీకరణాలకు ప్రత్యేక చిహ్న బాడీ లాంగ్వేజ్ ఉంటుంది. సైన్ లాంగ్వేజీలను ఒక భాషగా ఐరాస గుర్తించింది. సామాన్యులతో పాటు అంగవైకల్యం కలిగిన వారు కూడా కలిస్తే జాతి ప్రయోజనాలు పరిపూర్ణం అవుతాయి. చెవిటితనం జన్యపరంగా లేదా ఇన్‌ఫెక్షన్లతో కూడా రావచ్చని తెలుస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 466 మిలియన్ల చెవిటి దివ్యాంగులు, అందులో 34 మిలియన్ల పిల్లలు ఉన్నారు. పిల్లల్లో 60 శాతం నయం చేయగల చెవిటితనం ఉందని గుర్తించారు. చెవిటి వారిలో 80 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన పేద ప్రజలే ఉన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 12-35 ఏండ్ల వయస్సు కలిగిన 1.1 బిలియన్ల ప్రజలు వినికిడి సమస్యకు చేరువలో ఉన్నారని, వీరికి సరైన సమయానికి వైద్యం అందని యెడల



చెవిటి వారుగా మిగిలిపోతారని అంచనాకు వచ్చి హెచ్చరిస్తున్నారు. అంగవైకల్యంతో జీవించే వారికి మాత్రమే 300లకు పైగా సైన్ లాంగ్వేజ్‌లు అందుబాటులో ఉన్నాయి. మానవుడి నేత్రాలు అనేక భావాలను పలికిస్తాయి. మాటలకు అందని మనోహర భాషగా సైన్ లాంగ్వేజ్‌లు అంగవైకల్యం కలిగిన వారికి వినియోగపడుతున్నాయి. చెవిటి వారి మానవ హక్కుల పరిరక్షణతో పాటు వారికి సమాజం సహానుభూతితో చేయూత ఇవ్వడం, వినికిడి పరికరాలను ఉచిత వితరణ జరగాలనే సదుద్దేశంతో ఈ వేదికలను నిర్వహించుకుంటారు. వినికిడి లోపంతో బాధ పడుతున్న వారికి సంఘీభావాన్ని తెలపడం, వారి హక్కులను పరిరక్షించడం, నిధులను సేకరించడం, పేద చెవిటి వారికి వినికిడి పరికరాలను అందించడం, సమాజంలో వివక్షకు దూరంగా సామాన్యులతో సమానంగా చూడడం, అంగవైకల్యం శరీరానికేగాని మనసుకు, సామర్థ్యానికి కాదనే నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించాలి. డబ్ల్యూహెచ్ఓ అంచనాల ప్రకారం 2050 నాటికి 5 శాతం ప్రజలు, అనగా 700 మిలియన్ల ప్రపంచ ప్రజలు వినికిడి సమస్యలతో బాధ పడతారని, వయోవృద్ధుల్లో 25 శాతం చెవిటితనం ఉండవచ్చని తెలుస్తున్నది. వినికిడి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, బదిరులకు సహాయం చేస్తూ, అంగవైకల్య ప్రజలను జనజీవన స్రవంతిలో కలుపుకొని పోవాలని కోరుకుందాం.

# పేరుకే పలిమెల మండల కార్యాలయం






**– అధికారులు ఉండేది మాత్రం ఉమ్మడి మండలం మహాదేవపూర్ లోనే**

**అగ్నిధారన్యూస్ మంథని :** జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా లోని మారుమూల మండలం అయినా పలిమెల పేరుకు మాత్రమే మండలం.వివరల్లోకి వెళితే గత ప్రభుత్వం వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి కోస%శీ% 8 గ్రామ పంచాయతీ లను కలుపుకొని పలిమెలను నూతన మండలంగా 2016లో ప్రకటించింది. కానీ అప్పటి నుండి ఇప్పటి వరకూ బోర్డులకు, మాత్రమే పలిమెల మండలం, అభివృద్ధి మాట దేవుడెరుగు కానీ అధికారులు అయితే పాత మండలం అయినా మహాదేవ పూర్ నుండి తహసీల్దార్, ఎమ్మార్సీ, మండల ప్రజా పరిషత్, వ్యసాయ , వంటి కార్యాలయాలు ఏర్పాటు చేసుకొని పాలన సాగిస్తున్నారు.మహాదేవ పూర్ లో అధికారులు తిష్ట వేశారు. ఎవ్వరైనా ఉన్నత అధికారులు సందర్శించినప్పుడే వచ్చి వెళు తున్నారు.ప్రజలకు కనీస%శీ% కుల, ఆదాయ, సర్టిఫికెట్ తీసుకోవాలన్న కూడా 31 కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.అధికారులు స్థానికంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ



**కలెక్టర్ బదావత్ సంతోష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** వెల్దండ మండలం కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బదావాత్ సంతోష్ తనిఖీ చేయడం జరిగింది. గురుకుల పాఠశాలలో ఉన్న అనేక సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అలాగే విద్యార్థులకు విద్య పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపాధ్యాయులపై వేటు తప్పదు అన్నారు.పాఠశాలలో మరుగుదొడ్లు తాగునీరు అనేక సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత పనులను పూర్తి చేసిన అధికారులను పూర్తిగా అంచనాలను చేయాలని ఆదేశించారు.

## పెండింగ్ పనులు వేగావంతం చేయాలి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**






**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం లోని కల్వకుర్తి ఎత్తి పోతల పథకం పనులను ఎమ్మెల్యే క సి రెడ్డి నారా యణ రెడ్డి పరిశీలించారు. డి82 నాగిల్ల మరి యు దొడ్ల పహాడ్ శివారు లోని 59 కి మీ వద్ద ఆక్విడక్ట్ పనులను అధికారుల తో కలసి పరిశీలించారు అనంతరం పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు . అనంతరం తలకొండపల్లి మండల కేంద్రం లోని దేవకి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల సన్మాన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ఉపాధ్యాయులకు సన్మాన%శీ% చేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, లో,ఎస్ ,ఈ ఈ, ఈ శ్రీకాంత్, డి, ఇ దేవానంద్, పి ఎం వెంకట రావు, ఎ, ఇ రాఘవేంద్ర రెడ్డి, మండల ముఖ్య నాయకులు యాదయ్య , పాల్ రెడ్డి, హరీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలి



**బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జంగిలి యాదగిరి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంలో రుణమాఫీ కానీ రైతులు ప్రజాభవన్ ముట్టడి నేపథ్యంలో ఎలాంటి ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా వెల్దండ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన మండల అధ్యక్షుడు జంగిలి యాదగిరితో పాటు, యువనాయకులు శేఖర్ ల ను వెల్దండ పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టును ఉద్దేశించి జంగిలి యాదగిరిమాట్లాడుతూ,రైతులందరికీ రుణమాఫీ చేస్తాము అని చెప్పి చేయకపోగా ఇలాంటి అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను కాలరాయడమే అవుతుంది అన్నారు. ప్రజాస్వామిక పాలన అందించే బాధ్యత మాదని అనేకసార్లు ఎన్నికల ప్రచారంలో వాగ్దానాన్ని ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ అధికారంలోకి వచ్చాక వాటి అన్నిటినీ తుంగలో తొక్కి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుంది అన్నారు.

## ఆనందికి బంగారు పథకం..!

**= జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక**



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** పదవ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2024 అండర్ 16 విభాగం 600 మీటర్స్ పరుగుపందెంలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో 18-09-2024 రోజున జరిగిన రాష్ట్రస్థాయి క్రీడల్లో కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి – శంకర్ల కుమార్తె ఆనందిని గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికైంది. తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర అథ్లెటిక్స్ జనరల్ సెక్రెటరీ సారంగపాణి అభినందించినారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో జరిగే సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనున్నారు. ఆనందిని ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో పదవ తరగతి చదువుతుంది. ఈ సందర్భంగా కోచ్ రమేష్ అభినందించినాడు. అలాగే కమాన్ పూర్ మండలంలోని పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఆనందినికి అభినందనలు తెలియజేశారు.

## ప్రాణం తీసిన భూవివాదం





**పట్టపగలే దారుణ హత్య**

**అగ్నిధారన్యూస్ (పెద్దపల్లి క్రైమ్):** పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లి మండలం, కొత్తపల్లి గ్రామ శివారులో, కొత్తపల్లి గ్రామానికి చెందిన,రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కలవేన రాజేశం (60) దారుణ హత్యకు గురైన సంఘటన సంచలనంగా మారింది. దాదాపు గత పది పదిహేను సంవత్సరాలుగా అదే గ్రామానికి చెందిన మృతుని దగ్గరి బంధువులతో భూవివాదం నెలకొంది. ఇరు కుటుంబాల మధ్య పలుమార్లు భూ పంచాయితీలు జరిగాయి. భూవివాదం కేవలం గుంటలలో వ్యత్యాసం మాత్రమే ఉన్నట్లు సమాచారం. ఇప్పుడు ఆ కొద్దిపాటి భూ వివాదమే ప్రాణం తీసింది. మృతుడు రాజేశం గురువారం రోజు పొలం వద్దకు వెళ్ళి వస్తా అని తన భార్యదేవమ్మకు చెప్పి ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. అంతలోనే కొత్తపల్లి, కొలనుర్, మధ్యగల రహదారిపై హత్యకు గురైనట్లు రోడ్డు వెంట వెళ్లేవారు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ లక్ష్మణ్ రావు, సందర్శించి పరిశీలించారు.హత్య చేసి పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. మృతుని కొడుకు మాజీ ఎంపీటీసీ సాయికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య దేవమ్మతోపాటు ముగ్గురు కొడుకులు ఉన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ ని బాధితునికి అప్పగింత




**– మంథని ఎస్సై రమేష్**

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలం శ్రీరాంనగర్ కు చెందిన వోల్లాల రాంబాబు గత నెలలో తన ఫోన్ ని పోగొట్టుకోన్నాడు. సదరు విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.మొబైల్ ఫోన్ ని సిఇఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి గురువారం బాధితుడికి అప్ప చెప్పడం జరిగిందని మంథని ఎస్ఐ డి.రమేష్ తెలిపారు. ఎవరైనా ఈ విధంగా మొబైల్ పోగొట్టుకున్నట్లైతే సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకుంటే వారి ఫోన్లను గుర్తించి అప్పజెప్పడం జరుగుతుందని అన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామానికి బస్సు సౌకర్యం



**సింగల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** మాడుగుల మండలం అంతపేట్ గ్రామానికి ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఇబ్రహీం పట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును గ్రామానికి నడిపించడం జరిగింది ఇచ్చిన మాట ప్రకార%శీ% గ్రామానికీ బస్సు కేటాయించడం పై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నో రోజుల నుండి బస్సు సౌకర్యం లేక కాలి నడకన వెళ్లి ఇబ్బందులకు గురికావడం జరిగింది అన్నారు.దీంతో అంతంపేట గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## నూతన ఎస్సై నారాయణ కు సన్మానం



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండల బీ అర్ ఎస్ నాయకులు నూతనంగా వచ్చిన ఎస్సై నారాయణ కు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల బీ అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్, జాంబిగి శ్రీనివాస్ రెడ్డి యూత్ అధ్యక్షులు అంజి, జంబిగి యువ నాయకులు జంగి.రమేష్, ధర్మపుర్.హనుమంతు, సిరూర్ అంజయ్య,దిగంబర్. రైమ్ ఉన్నారు

# అరెస్టులకు భయపడే ప్రసక్తి లేదు

**మాజీ జెడ్పిటిసి దశరత్ నాయక్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండల కేంద్రంలలో మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ ముందస్తుగా అరెస్టు అయ్యారు. నేడు రుణమాఫీ కానీ రైతులు చలో ప్రజాభవన్ ముట్టడికి బి ఆర్ ఎస్ ప్రభుత్వం పిలుపు నివ్వడం జరిగింది. ఈ విషయంలో ఆయనను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈరోజు ఉదయాన్నే ఆయన తన పంట పొలానికి వెళు న్న మార్గ మధ్యలోనే కడ్తాల్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ప్రజా పాలన అంటే ప్రజల తరఫున పోరాడే ప్రజా నాయకులను అరెస్టులు చేయడమేన అని ప్రశ్నించారు. రేవంత్ సర్కార్ ప్రజా పాలన ముసుగులో నడుపుతున్న ప్రతిపక్ష నాయకులపై నియంత పాలన నడుపుతున్నారని ఆరోపించారు. తమ దొంగ పాలనను తెలంగాణలో ప్రజలంతా గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు వారి తో పాటు, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ సువాలి, పంతు నాయక్,మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్, నాయకులు చందు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకుల్లారా ఖబడ్దార్

## నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తగిన గుణపాఠం చెబుతాం

## గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్



**అగ్నిధారా న్యూస్ సిద్దిపేట జిల్లా (సిద్దిపేట జిల్లా** )దేశంలో నెలకొన్న దుస్థితిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిలదీస్తుండడంతో బిజెపి జీర్ణించుకోలేక పోతోందని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ విమర్శించారు. గురువారం గజ్వేల్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశ స్వాతంత్రంతో ఎలాంటి సంబంధం లేని బిజెపి కేవలం అధికార కాంక్షతో ప్రజలను రెచ్చగొడుతూ పబ్బ%శీ% గడుపుకుంటుందని తెలిపారు. అప్పటి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తో బిజెపికి ఎలాంటి సంబంధమే లేదని, కేవలం అధికారం కోసం ఆయన పేరును వాడుకుంటున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దేశాన్ని అప్పుల పాలు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ సిబిఐ ఈడి వంటి వాటిని సొంత ప్రయోజనాలకు వినియోగించుకున్నట్లు స్పష్టం చేశారు. దేశంలో ప్రజలను విభజించి పాలిస్తున్న బిజెపి పూర్తిస్థాయిలో మెజార్టీ రానప్పటికీ ఆ పార్టీ మిత్రపక్షాలను భయపెడుతూ మద్దతు కూడగట్టుకుంటుందని తెలిపారు. రాహుల్ గాంధీ పట్ల అనుచితంగా మాట్లాడిన బిజెపి నేత తన్వీందర్ సింగ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడంలో తప్పు లేదని అన్నారు. రాహుల్ గాంధీ హత్యకు కుట్ర పన్నుతున్న బిజెపి తగిన మూల్యం చెల్లించుకుంటుందని అయితే గజ్వేల్ లో చోటామోటా నాయకులు గా చెప్పుకుంటున్న బిజెపి నేతలు తమ స్థాయి మరిచి మాట్లాడుతున్నారు మీ స్థాయి ఏంటో కాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తేట తేలం అవుతుందని మరోసారి కాంగ్రెస్ నాయకులపై పిచ్చిపిచ్చిగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహించారని హెచ్చరిస్తున్నాం పట్ల చేసిన వ్యాఖ్యలను విరమించుకొని పక్షంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# గృహ జ్యోతి లబ్ధిదారులకు ఎంపిక పత్రాలు అందజేత



**అగ్నిధార న్యూస్, రామగుండం :** ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహ జ్యోతి పథకంలో అర్హులైన నిరుపేదలకు రూ.. 500 లకే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ఇస్తామన్న హామీలు నెరవేరుస్తూ గురువారం స్థానిక రెండో డివిజన్ లోని పీకే రామయ్య కాలని,ఇందిరమ్మ కాలనీలలోని అర్హులైన నిరుపేదలకు గృహ జ్యోతి పథకానికి అర్హులుగా ఎంపిక కాబడిన మహిళా సోదరీమణులకు పీకే రామయ్య కాలని రేషన్ డీలర్ వసంత, పీకే రామయ్య కాలని ఆర్పి గీతరాణి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రెండోవ డివిజన్ ఇంచార్జి మడిపెల్లి మల్లేష్, ఎంపిక పత్రాలను అందజేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ.ఇచ్చిన మాటకు కట్టుబడి అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందజేయడమే కాక ప్రజాపాలన కొనసాగిస్తున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి రెండో డివిజన్ ప్రజల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు.. తెలిపారు

# క్రమశిక్షణ పట్టుదలతో నే ఉన్నత శిఖరాలకు




## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి బి.రవి కుమార్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** విద్యార్థులు,క్రమశిక్షణ పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.రవికుమార్ అన్నారు. గురువారం వనపర్తి లోని తెలంగాణ మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది .ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యతో పాటు దేశభక్తి, సేవ భావము అలవర్చుకోవాలని సూచించారు. వివేకానందుని లాంటి గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. హక్కులతో పాటు బాధ్యతలను నిర్వర్తించాల్సిన అవసర విద్యార్థులు యువతులపై ఉందన్నారు. సమాజ హితమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. పిల్లలను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. చిన్నప్రాయంలోనే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయం వాదులు మహిళా చట్టాలు, సైబర్ నేరాలు, వినియోగదారుల చట్టం తదితర చట్టాలను వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య, శ్రీదేవి ,సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్, న్యాయవాద సంఘం వైస్ ప్రెసిడెంట్ డి. కృష్ణయ్య ,న్యాయవాది నరేందర్ బాబు, కళాశాల ప్రధానాచార్యులు హవిలా రాణి, తెలంగాణ మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు శ్రీధర్, అధ్యాపకులు విద్యార్థులు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి

**అగ్నిధారన్యూస్ కమాన్ పూర్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీల వారు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని కమాన్ పూర్ ఎంపీడీవో లలిత తహసిల్దార్ వాసంతి ఎంపీఓ కాటం భాస్కర్ లు అన్నారు. గురువారం వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ లిస్టు లో మార్పులు చేర్పులు చేయడం జరుగుతుందని దానికి మీ సలహాలు సూచనలు ఇవ్వాలని వారు పేర్కొన్నారు. అలాగే ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ బూత్ లో వచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏదైనా ఓటర్ లిస్టులో తప్పొప్పులు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని వారిని కోరారు. వివిధ పార్టీల నాయకులు సలహాలు సూచనలు ఇచ్చి రానున్న స్థానిక సాధారణ ఎన్నికల్లో సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు జంగేపల్లి అజయ్, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, నల్లవెల్లి శంకర్, వివిధ పార్టీల నాయకులు మచ్చగిరి రాము, రంగు సత్యనారాయణ గౌడ్, కొంతం శ్రీనివాస్, మల్లారం అరుణ్ ,అనవేన వేణు, వెంగలి రాజయ్య, మాదాసు విజయ్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ బకాయి వేతనాలు ఇంకెప్పుడు చెల్లిస్తారు

- అవస్థలు పడుతున్న పాంపాడ్ మిషన్ భగీరథ కార్మికులు

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** రెండు సంవత్సరాలుగా ముప్పు తిప్పలు పెడుతున్న మిషన్ భగీరథ అధికారులు

అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల పరిధిలో ఉన్న పంపాడ్ మిషన్ భగీరథ కార్మికులకు గత రెండు సంవత్సరాలుగా 3 నెలల 18 రోజుల బకాయి వేతనాలు ఇవ్వడం లేదని కార్మికులు పలుమార్లు భగీరథ అధికారుల చుట్టూ కార్యాలయాల చుట్టూ చెప్పు అరిగేలా తిరుగుతున్న బకాయి వేతనాలు ఇవ్వడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు.సంగారెడ్డి జిల్లా భగీరథ ఎస్సి, డీఈ, ఇఈ చుట్టూ తిరిగిన బకాయి వేతనాలు జడలేదయే వేతనాలు ఎగ్గొట్టిన కాంట్రాక్టు కంట్రాక్టుతో కుమ్మకైన అధికారులు,మేము ఎటుపోవాలి మా జీవనాన్ని ఎలా సాగించాలి అంటూ మొర్రో అంటున్న కార్మికులు నిరాశతో ఉన్నాం అంటున్న భగీరథ కార్మికులు జీతాలు రాక కుటుంబాన్ని పోషించలేకపోతున్నమంట్లు కన్నీరు మున్నీరు అవుతున్న భగీరథ కార్మికులు మా బాధను అర్థం చేసుకుని బకాయి వేతనాలు ఇప్పించగలరని అధికారులకు, నాయకులకు చేతులెత్తి ముక్కు తున్నం అంటూ వెడుకుంట్టున్న కార్మికులు.




# విశ్వశాంతి కోసమే "మృత్యుంజయ యజ్ఞం"

- యాగానికి పోటెత్తిన భక్తులు
- వేదమంత్రాలతో ప్రతిధ్వనించిన ఆశ్రమం
- యాగానికి శ్రీశైలం ప్రధాన అర్చకులు

**అగ్నిధార న్యూస్(సంగారెడ్డి జిల్లా)** జహీరాబాద్ నియోజకవర్గ ము,ఝరాససంగం మండల్,బర్దిపూర్ గ్రామంలో విశ్వశాంతి సనాతన ధర్మ రక్షణ కోసం మృత్యుంజయ మంత్ర సహస్ర యజ్ఞం నిర్వహిస్తున్నట్లు బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహరాజ్, మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్, విశ్వ మానవ ఆధ్యాత్మిక పరిషత్ సభ్యులు రాచయ్య స్వామి, నీలా వెంకటేశం పేర్కొన్నారు. గురువారం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమం లో విశ్వశాంతి, లోక కళ్యాణార్థం మృత్యుంజయ వైభవంగా మహా యజ్ఞం నిర్వహించారు. యజ్ఞానికి కర్ణాటక, మహారాష్ట్ర తో పాటు జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి, బీదర్ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం 10 గంటలకు గణపతి పూజతో ప్రారంభమైన యజ్ఞం మధ్యాహ్నం వివిధ పూజా కార్యక్రమాలు మృత్యుంజయ మహామంత్రం యజ్ఞం పూర్ణాహుతి, మహా మంగళ హారతి తో యజ్ఞం వైభవంగా ముగిసింది. వేదమంత్రాలతో దత్తగిరి మహరాజ్ ఆశ్రమం పరిసరాలు ప్రతిధ్వనించాయి. ప్రతి నెల పౌర్ణమి మరుసటి రోజు యజ్ఞం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. యజ్ఞ ప్రభావం సుమారు 100 కిలోమీటర్ల మేరకు ఉంటుందని కలుషితమైన వాతావరణాన్ని సైతం యజ్ఞ ప్రభావంతో పరిశుభ్రపరుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. యజ్ఞాన్ని శ్రీశైలం ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, నాగరాజ్ శాస్త్రి, ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యా రు.ఈ కార్యక్రమానికి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం ఇతర పార్టీ నాయకుల హాజరయ్యారు. యజ్ఞ యజమానులు హాజరయ్యారు.



# పీసీసీ ప్రెసిడెంట్ కు రామగుండం ఎమ్మెల్యే ఆత్మీయ సన్మానం...






## హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా వేడుకలు..

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** తెలంగాణ రాష్ట్ర పీసీసీ ప్రెసిడెంట్ గా ఇటీవల ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ ను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆత్మీయంగా సన్మానించారు ఈ మేరకు గురువారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన వివిధ కులాల ఆత్మీయ అభినందన సభలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పాల్గొని మహేష్ కుమార్ గౌడ్ కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎంతో కీలకమైన పదవిని వరించిన మహేష్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతం తో పాటు ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తి అని పేర్కొన్నారు. అన్ని వర్గాలతో... అందరితో ఆత్మీయంగా కలిసి ఉండే మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ పగ్గాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రం లోని ప్రజలు ఆశించిన విధంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ క్రమంలో పదేళ్ల గడీల పాలన నుంచి స్వచ్ఛమైన కాంగ్రెస్ పార్టీ చేతికి ప్రజలు పరిపాలన వ్యవస్థ ను అవకాశాన్ని ఇచ్చారన్నారు. ఇదే క్రమంలో ప్రజలు ఆశించిన మేరకు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి టీం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో పార్టీని ప్రజా ప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరచడంలో మహేష్ కుమార్ గౌడ్ అనుభవమున్న వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంతరావు తోపాటు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఆపద వస్తేఅండగా ఉంటా..



## ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వరప్ప.

**అగ్నిధార న్యూస్ ముహమ్మదాబాద్ గండీడ్:** కార్యకర్తలకు ఆపద వస్తే ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఓబిసి మోర్చారాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఐ ఈశ్వరప్ప తెలిపారు.గండీడ్ మండలం, వెన్నచేడ్ గ్రామానికి చెందిన వడ్ల అర్జున్ ఆకస్మికంగా గుండెపోటుతో మరణించాడని గ్రామ బిజెపినాయకులు, కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప అందుబాటులో లేని సందర్భంగా గురువారం గ్రామ నాయకులు చేత ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వెన్న ఈశ్వరప్ప ఆయన మాట్లాడుతూ ఆపద వస్తే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని తెలిపారు.అలాగే అర్జున్ కుటుంబానికి అండగా ఉంటామని అధైర్యపడవద్దు అని మృతుడి కుటుంబ సభ్యులకు సూచించారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెలో రాచకొండ లక్ష్మీరాజంకు సుందరం ఫౌండేషన్ ద్వారా గురువారం బియ్యం అందజేశారు. ఇటీవల లక్ష్మి రాజ్యం భార్య పోచమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని బోనాల వెంకటస్వామి పరామర్శించి బియ్యాన్ని సుందరం ఫౌండేషన్ అధ్యక్షుడు బోనాల మల్లయ్య ఆదేశాల మేరకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు జంగపల్లి లక్ష్మణ్ గెల్లు లింగయ్య పిట్టల తిరుపతి మబ్బు శంకర్ కురుమిళ్ళ ప్రశాంత్ రెవల్లి శివ పిడుగు భీమ లింగు అరుణ్ బాలు సంతోష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** ఏఐసీసీ అగ్రనేత పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఢిల్లీ బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీవింధర్ సింగ్ శివసేన పార్టీ ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ రాహుల్ గాంధీ పైన నాలుక కోస్తామని చంపుతామని బిజెపి నాయకులు చేసినటువంటి వ్యాఖ్యాలను ఖండిస్తూ గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై బైఠాయించి రాస్తారోకో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, హాజరై మాట్లాడుతూ భారతదేశంలో అగ్రనేత ప్రజా సమస్యలే గేయంగా పనిచేస్తూ జో డోయాత్ర ద్వారా దేశమంత పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రాహుల్ గాంధీ పైన చేసినటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు రాహుల్ గాంధీ, నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అన్ని పార్టీల మన్ననలు పొందుతున్నాడు అలాంటి నాయకుని పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుకునే ప్రసక్తే లేదని బిజెపి నాయకుల ఆఫీసులను ముట్టడిస్తామని అని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా 10 సంవత్సరాల నుండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ప్రభుత్వాల దృష్టికి అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడు వలె పనిచేసి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు అంతేకాకుండా తీవ్ర వ్యాఖ్యలు చేసినటువంటి వారిపైన చర్యలు తీసుకోవాలని దీనికి బాధ్యత వహిస్తూ హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాలు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# సెకండ్ ఏఎన్ఎం లను పర్మనెంట్ చేయాలి




**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:** –తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ మహమ్మదాబాద్: రాష్ట్రంలో ఉద్యోగ భద్రతకు నోచుకోకుండా ప్రజా ఆరోగ్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న రెండో ఏ ఎన్ యం లను తక్షణమే పర్మనెంట్ చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మహమ్మదాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సందర్శించి రెండో ఏఎన్ఎంల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:– సెకండ్ ఏఎన్ఎంలు వైద్య ఆరోగ్య రంగంలో ప్రముఖ పాత్రపోషిస్తున్నారని,ప్రజలందరికీ ప్రభుత్వ వైద్యం అనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామ గ్రామాన రేయింబవళ్ళు శ్రమిస్తూ ప్రజలకు ఆరోగ్యశాఖకు వారధిగా ఉన్నారని అన్నారు. ఇలాంటి సెకండ్ ఏఎన్ఎంల పట్ల గత ప్రభుత్వం చిన్న చూపు చూస్తూ శ్రమ దోపిడీకి పాల్పడిందని గుర్తు చేశారు.మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సిబ్బందికి ఉద్యోగ భద్రత తోపాటు వారి సంక్షేమానికి పెద్దపేట వేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. సెకండ్ ఏ ఎన్ యం ల సమ్మె కాలంలో ఇచ్చిన వాగ్దానాలను కూడా అమలు చేయలేదని అన్నారు. మానవత దృక్పథంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సెకండ్ ఏఎన్ఎం లను వెంటనే0 పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మహమ్మదాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండో ఏఎన్ఎంలు గిరిజ రెడ్డి, కొండమ్మ,నిర్మల, కవిత, శోభ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల నుండి బియ్యం తీసే ప్రక్రియ పట్ల విద్యార్థులకు అవగాహన...





**ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 19 ( ):** వడ్ల నుండి బియ్యం తీసే ప్రక్రియ పట్ల ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇండస్ట్రియల్ ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఐదో తరగతి విద్యార్థులు శ్రీ సీతారామ ఆంజనేయ రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా మనం పండించే వడ్ల నుండి బియ్యం తీసే ప్రక్రియ పట్ల విద్యార్థులకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఉపాధ్యాయులు, రైస్ మిల్ యజమాని మాడూరి సందీప్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా మాట్లాడుతూ, మన దైనందిన జీవితంలో తినే అన్నం ఎలా వస్తుందనే ప్రక్రియను విద్యార్థులకు నేరుగా చూపించడం కోసం విద్యార్థులను రైస్ మిల్ సందర్శనకు తీసుకురావడం జరిగిందని,ఈ ప్రక్రియలో భాగంగా మొదట వడ్లను స్టీమర్ల ద్వారా బాయిల్ చేసి, వడ్ల నుంచి బియ్యం తయారయ్యే ప్రక్రియను విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లు చూపించడం జరిగిందని తెలిపారు. ఈ రోజుల్లో కొంతమంది పిల్లలకు అసలు తినే అన్నం ఎలా వస్తుందనేది అవగాహన లేకుండా పోయిందని, ఆ అవగాహన కల్పించడం కోసమే విద్యార్థులను ఈ పర్యటనకు తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ పర్యటనకు సహకరించిన రైస్ మిల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

**జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ వెల్లడి.**

**అగ్నిధారన్యూస్,మంథని, సెప్టెంబర్ -19:** మంథని మండలం నాగారం గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు.బుధవారం అర్ధరాత్రి సమయంలో సివిల్ సప్లైస్ కమిషనర్ కార్యాలయ ఓఎస్డి ప్రభాకర్ రెడ్డి పక్కా సమాచారంతో మంథని మండలం నాగారం గ్రామంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు అన్నారు ఈ సందర్భంగా...జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ.... మంథని మండలం నాగారం గ్రామంలో మిని డిసిఎం వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని అన్నారు. 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యం, మినీ డీసీఎం వ్యాన్ లను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఫీజ్ చేసిన రేషన్ బియ్యాన్ని ఎం.ఎల్.ఎస్ పాయింట్ మంతనికి తరలించామని, డీసీఎం వ్యాన్ ను మంథని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని పౌరసరఫరాల అధికారి తెలిపారు. వాహనం యజమాని, డ్రైవర్, అక్కడ పనిచేస్తున్న ఇతర లేబర్ పై తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.వీటి విలువ 2.78 లక్షల విలువ ఉంటుందనీ తెలిపారు.ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

# అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి



**సర్వే నిర్వహించి నెల రోజులలో భూసేకరణ సమస్యలను పరిష్కరించాలి.**

**సింగరేణి భూసేకరణ సమస్యపై సమావేశం.**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, సెప్టెంబర్– 19:** సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... సింగరేణికి సంబంధించి బుధవారం పేట గ్రామంలో 88 ఎకరాలు భూసేకరణ చేసి సింగరేణికి అప్పగించాల్సిన అవసరం ఉందని, అక్కడ భూ సేకరణకు సంబంధించి రికార్డుల అంశంలో సమస్యలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. బుధవారం పేట గ్రామంలో సర్వే నిర్వహించి భూసేకరణ సమస్యలను నెలరోజుల వ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని ఆర్డీఓ హనుమా నాయక్, సింగరేణి, , రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో బిజెపి పార్టీని బలమైన శక్తి నిలుపుదాం



**అగ్నిధారాన్యూస్ (గోదావరిఖని)** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ ప్రచారం సంబంధిత అంతర్గత సమావేశం ఈ రోజు గోదావరిఖని లో అసెంబ్లీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సభ్యత్వ ప్రముఖ్ క్యాతం వెంకటరమణ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. సభ్యత్వ ప్రాజెక్ట్ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజల మధ్యకు పార్టీ ఉధృతంగా చేరి, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం అవసరం. పార్లిమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ కి పెద్ద ఎత్తున ఓట్లు వేయడం వల్ల ప్రజల్లో బీజేపీ కి ఎంత ఆదరణ పెరిగిందో తెలిసింది. ఆ ఆదరణ ను సభ్యత్వ రూపంలో చేర్పించడం ద్వారా బీజేపీ పథకాలు, పోరాటాలు ప్రతి గడపకు చేరుతాయి. పార్టీకి కొత్త సభ్యుల చేరికలను పెంచడం ద్వారా రామగుండంలో బీజేపీ మరింత బలపడాలని ఆశిస్తోంది. ఈ కార్యక్రమంలో, కొత్త సభ్యులను ఆకర్షించడానికి ప్రత్యేక పథకాలు, ప్రచార వ్యూహాలను అమలు చేయడం ముఖ్యంగా యువత మరియు మహిళలను లక్ష్యంగా చేసుకుని కార్యక్రమాలు నిర్వహించాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, నవీన్ గౌడ్, నాయకులు సీనియర్ నాయకులు పంగ రవి, ఇప్ప నరసింహులు, అందె రాజ్ కుమార్, బొడ్డుపల్లి రంజిత్, మచ్చ విశ్వాస్, ప్రవీణ్, బియ్యాల మహేందర్, గజ్జెల భాస్కర్, దాసరి సుమలత, రెవెల్లి పద్మ, స్వప్న మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హత పత్రాలు అందజేత



**అగ్నిధారన్యూస్ (గోదావరిఖని )**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన విధంగా మహిళలకు తోడుగా అండగా నిలిచేందుకు 500 కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశానుసారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 11 డివిజన్లో లబ్ధిదారులకు,కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, అర్హత పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షాన నిలిచే ప్రభుత్వమని తెలుపుతూ రానున్న రోజుల్లో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేస్తారని తెలిపారు.ఇప్పటికే గృహ జ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య భీమా 10 లక్షలు అమలు చేశామని. రామగుండం నియోజకవర్గం అభివృద్ధి పథకంలో ముందుకు నడిపిస్తున్నటువంటి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రతి పథకాన్ని అమలు పరుస్తారని పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్పి సరోజన తో పాటు అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# బాలల హక్కుల పరిరక్షణే ధ్యేయం

**– రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ అనుమాండ్ల శోభారాణి**

**అగ్ని ధారా న్యూస్, ధర్మసాగర్:** బాలల హక్కుల పరి రక్షణే ధ్యేయంగా కమిషన్ పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ అనుమాండ్ల శోభారాణి అన్నారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా సమగ్ర శిశు అభివృద్ధి పథకం హనుమకొండ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గురువారం రోజున ధర్మసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీడీపీవో ఎం విశ్వజ అధ్యక్షతన సరైన పోషణ, బాలల హక్కులు పరిరక్షణ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగ శోభారాణి హాజరైనారు. వారు మాట్లాడుతూ.. బాల బాలికల ఎదుగుదలకు సరైన పోషణ అవసరమని, పోషకాహారం సరిగా ఉంటే బాల బాలికలు ఆరోగ్యంగా ఉంటారని. ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై శ్రద్ధ ఆసక్తులు పెరుగుతాయని తద్వారా వారు బాల్యం నుంచే సరైన దిశా నిర్దేశం చేసుకొనుటకు వీలవుతుందని అన్నారు, ఈ క్రమంలో మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి సూచించారు.బాలల హక్కులకు భంగం కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలుగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు.బాలల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఉన్నదని, బాలల హక్కుల సమస్యలు ఉంటే సంప్రదించాలని అన్నారు. బాలల హక్కులు గురించి అవగాహన పెంపొందించుకొని భావి జీవతం ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షిం చారు .అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి నాగ పద్మజ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన స్వచ్ఛత సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు వేదిక లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని గర్భిణీ బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం జాగ్రత్తలపై వివరించారు. ప్రి ప్రైమరీ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ అరుణ్ జ్యోతి, శాస్త్రవేత్త డాక్టర్ జి గణేష్ , సిడిపివో విశ్వజ, సూపర్వైజర్లు ఝాన్సి, రజిత, స్వరూప,జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి మహిళపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి

డాక్టర్ కళ్యాణ్ నాయక్.....
బిజెపి స్టేట్ మోర్చా స్టేట్ ప్రెసిడెంట్....

**హైదరాబాద్ :** రాజ్ భవన్ లో గవర్నర్ ను బిజెపి రాష్ట్ర ఎస్టీ మోర్చా నాయకులు కళ్యాణ్ గురువారం కలిసారు. ఆదివాసి మహిళపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న అఘాయిత్యాలపై వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన గవర్నర్ జై నూరులో పర్యటిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. 1 ఆఫ్ 70 ఆక్ట్ ను కఠినంగా అమలు చేయాలి. జై నూరు లో ఆదివాసి మహిళలు యువకులు కు రక్షణ లేదు. పిసా చట్టం ఉల్లంగా జరుగుతుంది. 1ఆఫ్ 70 యాక్ట్ సక్రమంగా అమలు కావడం లేదు. తెలంగాణ వ్యాప్తంగా గిరిజనులకు రక్షణ లేకుండా పోయింది. రేవంత్ సర్కారు ముస్లింల కోసమే పనిచేస్తుంది. జై నూరులో ఆదివాసులను చంపేందుకు కుట్ర చేస్తున్నారు. ప్రభుత్వం విచారణ చేపట్టాలి. గిరిజన యువకులపై 60 మంది పై అక్రమ కేసులు పెట్టారు. గవర్నర్ సానుకూలంగా స్పందించారు. జైనూరులో పర్యటిస్తానని హామీ ఇచ్చారని అయన అన్నారు.

## మద్యం మత్తులో కన్నతల్లిని చంపిన తనయులు

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా పరిగి మండలం సయ్యద్ మల్కపూర్ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు అన్న తమ్ముళ్లు వెంకటయ్య ,శ్రీనివాస్ లు మద్యం మత్తులో (మద్యం కోసం) క్వాటర్ సీసాలకోసం గొడవపడి కొట్టుకుంటుండగా అడ్డు వెళ్లిన తల్లి శంఖరమ్మను చిన్నకొడుకు శ్రీనివాస్ తోసివేయబంతో ఒక్కసారిగా ఇంటిముందు ఉన్న సీసీ రోడ్డుపై పడి తలకు గాయంకావడంతో అక్కడిక్కడే మృతిచెందింది.సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి శంఖరమ్మ మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు. క్వార్టర్ సీసాలకోసం ఇద్దరం గొడవ పడుతుండగా మధ్యలో తన తల్లి శంఖరమ్మను తమే పక్కకు తోసేసినట్లు అనుకొకుండా ఈ ఘటన జరిగినట్లు మద్యం మత్తులో ఉన్నట్లు బాదిత కొడుకులు తెలిపారు.

వీరిది చెంచు కులం అత్యంత బీదరికం రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితి వీళ్లది.కష్టపడి తెచ్చుకున్న డబ్బుతో ప్రతి రోజు కడుపునింపుకుంటూ జీవనం కొనసాగిస్తారు.మద్యానికి బానిసైన వీరికుటుంబం తన తల్లి మరణానికి కారణమైయ్యారు.తల్లి మరణంపై ఎటువంటి బాదలేకుండా ఇంకా క్వార్టర్ సీసాలకోసం ఆసుపత్రి ముందూ గొడవలు పడుతూనే ఉన్నారు. నివ్వే అమ్మను చంపావంటు ఒకడూమరోకడేమో నివ్వే చంపావండు ఒకరిపైఒకరు నిందలం వేసుకుంటున్నారు.

## ఆ పిల్లలు దొరికారు



**నల్గోండ :** నల్లగొండ జిల్లా పరిధిలోని దేవరకొండ మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థుల మిస్సింగ్ కథ సుఖాంతమయ్యింది. రెండు రోజుల క్రితం పాఠశాల హాస్టల్ నుంచి ముగ్గురు పదో తరగతి విద్యార్థులు అదృశ్యమవ్వగా.. ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్నారు పోలీసులు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేతృత్వంలో 48 గంటలుగా మూడు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇబ్రహీంపట్నంలో ముగ్గురు పిల్లల ఆచూకీ కనుగొన్నారు. . విద్యార్థులను తీసుకొచ్చి తల్లితండ్రులకు అప్పజెప్పారు. విద్యార్థులకు, పేరెంట్స్ కు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇక.. విద్యార్థుల మిస్సింగ్ మిస్టరీ సుఖాంతం కావడంతో.. పేరెంట్స్, పాఠశాల నిర్వాహకులు ఊపిరి పీల్చుకున్నారు. 48 గంటల్లోనే ముగ్గురు మిస్సింగ్ స్టూడెంట్ మిస్టరీ ఛేదించిన పోలీస్ సిబ్బందిని ఎస్పి శరత్ చంద్ర పవర్ అభినందించారు.

## పోలీసు కన్వెన్షన్ సెంటర్‌ను సందర్శించిన కమిషనర్



**సిద్దిపేట :** పోలీస్ కన్వెన్షన్ సెంటర్, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ ను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కన్వెన్షన్ పరిసర ప్రాంతాలను మరియు పోలీస్ కన్వెన్షన్ ఆవరణలో ఉన్న రిజర్వ్ ఇన్స్పెక్టర్ వెల్ఫేర్ ఆఫీస్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ కన్వెన్షన్ సెంటర్ మరియు చుట్టూ పరిసర ప్రాంతాలను ఎప్పుడు ఆహ్లాదకరంగా పచ్చదనం పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. వెల్ఫేర్ ఆఫీసులో ఉన్న రికార్డ్స్ ఏరోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పోలీసుల వెల్ఫేర్ గురించి సబ్సిడరీ క్యాంటీన్ ద్వారా నిత్యవసర సరుకులు మార్కెట్ కంటే చాలా తక్కువ రేటులో అందించడం జరుగుతుందన్నారు. మరియు పోలీస్ కన్వెన్షన్ హాల్ పోలీస్ పిల్లలకు సంబంధించిన ఫంక్షన్స్ ఏదైనా మెంటెనెన్స్ చార్జీ తీసుకొని ఫంక్షన్ చేసుకోవడానికి అనువుగా ఉన్నదని తెలిపారు. రాబోవు రోజులలో సిబ్బంది పోలీస్ అధికారుల సంక్షేమం గురించి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులను నాశనం చేసే కుట్రలను కేటీఆర్ మానుకోవాలి

మంత్రి రాజనర్సింహ

**హైదరాబాద్ :** ప్రభుత్వ ఆసుపత్రులను నాశనం చేసే కుట్రలను కేటీఆర్ మానుకోవాలి. మంత్రి రాజనర్సింహ ప్రభుత్వ ఆసుపత్రులను నాశనం చేసే కుట్రలను మానుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. బీఆర్ఎస్ కుట్రలను నమ్మి భయపడవద్దని. ధైర్యంగా గాంధీ ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గాంధీ ఆసుపత్రిని నాశనం చేసి పేద రోగులు రాకుండా చేసి కార్పొరేట్ ఆసుపత్రులకు లబ్ది చేకూర్చాలని కేటీఆర్ కుట్రపన్నుతున్నారని మంత్రి ఆరోపించారు.

# అంగన్వాడిలో పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించాలి







**ప్రీ స్కూల్ సెలబస్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలి.**
**వసతుల కల్పనకు ప్రతిపాదనలు ఇవ్వాలి.**
**షెడ్యూల్ ప్రకారం పోషణ్ మహా-24 నిర్వహణ ఉండాలి.**
**......జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...**

పెద్దపల్లి, సెప్టెంబర్-19: జిల్లాలోని పిల్లల ఎదుగుదలను అంగన్వాడి కేంద్రాల ద్వారా పక్కాగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ , శిక్షణ మొదలగు వివరాలను కలెక్టర్ సంక్షేమ అధికారి అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు, అక్కడ గమనించిన పరిస్థితులు మొదలగు వివరాలను కలెక్టర్ సూపర్వైజర్ లను ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...అంగన్వాడి టీచర్లకు ఉదయం 9 నుంచి 12 గంటల మధ్య ప్రీస్కూల్ కరికులం గురించి, కరదీపిక %డ% ప్రియదర్శిని పుస్తకాల ఆవశ్యకత ప్రాముఖ్యత తెలిసేలా సూపర్వైజర్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, దానికి తగిన విధంగా టీచర్లకు శిక్షణ అందించే బలోపేతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్ వాడి కేంద్రాల తనిఖీ సమయంలో పిల్లలకు బేస్ లైన్ టెస్ట్ నిర్వహిస్తానని, వారిని దానికి తగిన విధంగా తీర్చిదిద్దుతూ , పిల్లల భవిష్యత్తుకు మంచి పునాదులు వేయాలని కలెక్టర్ వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను 100 శాతం మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో ఫుడ్ కమోడిటీ పరంగా ఎటువంటి గ్యాప్ లేకుండా ఐసిడిఎస్ సర్వీస్ లకు ఆటంకం కలగకుండా చూడాలని, దీనికి సంబంధించి గ్యాప్స్ వస్తే వెంటనే అదనపు కలెక్టర్ కు లేదా తనకు తెలియజేయాలని కలెక్టర్ సిడిపిఓ లను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో వచ్చే గుడ్లు తీసుకునే సమయంలో దాని బరువు ప్రమాణాలు పరిశీలించాలని, ప్రమాణాలు లేని పక్షంలో గుడ్లు తీసుకోవద్దని టీచర్లకు సూచించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

పోషణ లోపంతో ఎత్తు తక్కువ, బరువు తక్కువ గల పిల్లల కోసం నిర్దేశించిన సూపర్వైజడ్ సప్లిమెంట్ ఫీడింగ్ ప్రోగ్రాం సంబంధించిన వీడియోలు గ్రూపులలో షేర్ చేస్తూ, ఆ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. మాల్ న్యూట్రిషన్ సంబంధించి సంక్షేమ శాఖ వద్ద, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా ఒకే విధంగా సమాచారం ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాలకు సంబంధించి మరమ్మత్తులు, అవసరమైన ప్రతిపాదనలు గురించి ఖచ్చితమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో మరమ్మత్తులు టాయిలెట్స్ నిర్మాణం గురించి ఈఈ పంచాయతీరాజ్ కు లెటర్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పోషణ్ మహా-24 కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా చూడాలని, ప్రతినెల 10కి తక్కువ కాకుండా అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి గ్రోత్ మానిటరింగ్, అక్కడ ఉన్న వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించాలని జిల్లా కోఆర్డినేటర్ పోషణ అభియాన్ ను కలెక్టర్ ఆదేశించారు. పోషణ మహాలో భాగంగా స్వయం సహాక సంఘాలకు పోషణ అభియాన్ కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,సిడిపిఓ లు కె.కవిత, అలేఖ్య, పుష్పలత, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన పరికరాలు సిద్ధం

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**కంటి శస్త్ర చికిత్స సేవా విభాగాన్ని త్వరితగతిన ప్రారంభించాలి**
**డెంటల్ ఫీలింగ్ సేవలు ప్రారంభించడం ప్రశంసనీయం**
**జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్ నాలుగు లక్షల వ్యయంతో నూతనంగా కొనుగోలు చేసిన వైద్య పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ పరికరాలను వినియోగించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో నూతనంగా నిర్మాణం అవుతున్న కంటి శస్త్ర చికిత్స విభాగాన్ని కలెక్టర్ పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేసి కంటే శస్త్ర



చికిత్స విభాగాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కంటి చికిత్స విభాగంలో కలెక్టర్ ఏడు లక్షల రూపాయలు ఖర్చు చేసి అవసరమైన పరికరాల కొనుగోలు చేశారు. జిల్లా ఆస్పత్రిలోని డెంటల్ ఓపి పరిశీలించిన కలెక్టర్ డెంటల్ విభాగంలో రెండు లక్షలతో కొనుగోలు చేసిన పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. డెంటల్ ఫీలింగ్ సేవలు ప్రారంభించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ వైద్యులను ప్రశంసించారు. ఆస్పత్రి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చిత్తశుద్ధితో పని చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు డెంటల్ కంటి శస్త్ర చికిత్స డాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు మేధో శక్తిని అందిస్తాయి...**

**భద్రాద్రి కొత్తగూడెం** చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా,మండల స్థాయి లో అనేక క్రీడా మైదానాలు ఏర్పాటు చేసిందని విద్యార్థిని విద్యార్థులు క్రీడాలలో పాల్గొని వారు ప్రతిభను మెరుగుపరుచుకునే విధంగా ప్రోత్సహిస్తుందని , మణుగూరులో జిల్లా ఉన్నత పాఠశాల లో మండల స్థాయి క్రీడలకు జ్యోతి ప్రజ్వలన చేసిన సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. వాయిస్ ఓవర్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల స్థాయి క్రీడా లకు జ్యోతి ప్రజ్వలన చేసిన సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించే లక్ష్యంతో బడిబాట అమ్మ ఆదర్శ పాఠశాలలు నెలకొల్పి కోట్ల రూపాయలు నిధులను కేటాయిస్తూ ప్రభుత్వ విద్యను కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు వ అందిస్తుందన్నారు. క్రీడలో విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు మీదో శక్తిని అందిస్తుందని విద్యార్థుల మధ్య స్నేహశీలతను పెంపొందిస్తుందన్నారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో 17 ప్రభుత్వ 13 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు క్రీడ పోటీలలో పాల్గొంటున్నారని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో క్రీడ మైదానాలతో పాటు క్రీడ సామాగ్రిని సమకూర్చడమే గాక విద్యార్థిని విద్యార్థులకు క్రీడలలో పాల్గొనే విధానంగా ప్రోత్సహిస్తున్నామన్నారు, ప్రభుత్వ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని మణుగూరు జిల్లా ఉన్నత పాఠశాలకు మంచినీటి సౌకర్యం కొరకు 20 లక్షల రూపాయల కేటాయించామని, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## అందినకాడికి దోచుకున్న బీఆర్ఎస్ నేతలు



మిర్యాలగూడ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజలు హర్షించే విధంగా ప్రజా పరిపాలన కొనసాగుతుందని. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఎంపీ రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన అన్ని హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని చెప్పారు. పదేళ్లు సచివాలయానికి రాని చరిత్ర కేసీఆర్ ది అయితే.. ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే చరిత్ర రేవంత్ రెడ్డి అని అన్నారు.కేటీఆర్ అనే ఒక బచ్చ ,ఆరోగ్యం సరిగా లేక మతి భ్రమించి మాట్లాడుతున్నాడని, అధికారంలోకి వస్తాం.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తరలిస్తామని పగటి కలలు కంటున్నాడని తెలిపారు. అభివృద్ధి పేరుతో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడిందన్నారు అపార్టీ నాయకులు మంత్రులు ఎమ్మెల్యేలు అందిన కాడికి దోచుకున్నారని విమర్శించారు. 60 ఏళ్ల క్రితం తాము కట్టిన నాగార్జునసాగర్ ఇప్పటికీ చెక్కుచెదరలేదని 9వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం దుస్థితే బీఆర్ఎస్ ప్రభుత్వ దోపిడీకి నిదర్శనం అన్నారు. నల్గొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ కూల్చివేత పై స్పందిస్తూ చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నామని.. అయినా పార్టీ ఆఫీస్ కూల్చివేతపై కోర్టును ఆశ్రయించింది వాళ్లే కానీ తాము కాదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం నాలుగేళ్లు వెనక్కి వెళ్లిందని, తాము అధికారంలోకి రాగానే నిధుల విడుదల పర్యావరణ అనుమతుల క్లియరెన్స్ సాధించమన్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తిస్థాయిలో పనులు పూర్తవుతాయన్నారు.
ముందుగా.. నార్కట్ పల్లి అద్దంకి రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం 150 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన నాలుగు అండర్ పాస్ నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. మిర్యాలగూడ రైస్ మిల్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలోని వరద బాధితులకు 30 టన్నుల బియ్యాన్ని సహాయంగా పంపడం జరిగింది.

## అద్వాన్నంగా మారుతున్న గురుకులాలు

**దేవరకొండ :** మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు తప్పిపోవడం పట్ల బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ముగ్గురు విద్యార్థులను సురక్షితంగా తీసుకొచ్చి తల్లితండ్రులకు అప్పగించాలి. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలలు అద్వానంగా మారుతున్నాయి. కలుషిత ఆహారం తిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు,ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి వుంది. గురుకులాల అధ్వాన్న పరిస్థితికి,విద్యార్థుల మరణాలకు విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న నువ్వే బాధ్యుడివి. మీ పాలన ఎట్లుందో చెప్పడానికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న గురుకులాలే నిదర్శనమని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన గురుకులాలు ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి. ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడం మానేసి ఇప్పటికైనా పాలన మీద దృష్టి పెట్టాలి. మొద్దునిద్రను వీడి గురుకులాల్లో విద్య, భోజనం, వసతులు కల్పించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని అన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com